విశాలాంధ్ర
తిరుపతి జిల్లా
చిత్తూరు జిల్లా
సోమవారం 29 జనవరి 2024 8పేజీలు

తెలంగాణ రాష్ట్రం కొత్తగూడెం సిపిఐ ఎమ్మెల్యే గా గెలిచిన అనంతరం తొలిసారి తిరుపతికి విచ్చేసిన కూనం నేని సాంబశివరావు గారిని సత్కరిస్తున్న విశాలాంధ్ర బ్యూరో ఇంచార్జీ డాక్టర్ ప్రసాద్, బ్రాంచ్ మేనేజర్ సుబ్బారాయుడు.

చంద్రబాబు కారకుతలు కూస్తే

రాళ్ల దెబ్బలు తగులుతాయి: మంత్రి పెద్దిరెడ్డి

విశాలాంధ్ర - పుంగనూరు: మండల పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభోత్సవాలు చేయ డానికి ఒకరోజు పర్యటన భాగంగా రాష్ట్ర మంత్రి వర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పుంగనూరుకు విచ్చే యడం జరిగింది పలు ప్రారంభోత్సవాలు ప్రారం భించిన తర్వాత మండలంలోని గూడూరు పల్లి సమీపన ఇల్లు పట్టాల పంపిణీ కార్యక్రమ బహిరంగ సభలో పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 99 శాతం పూర్తి చేయడం జరిగిందని దీనివల్ల అనేక మంది పేద ప్రజలకు సంక్షేమం అభివృద్ధి అందాయన్నారు గతంలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు 2014లో చంద్రబాబు వస్తే జాబు వస్తుందని మాయమాటలు యువతకు చెప్పడంతో పాటు ఆరువందల హామీలు ఇవ్వడం జరిగిందని వాటిలో ఒక్క హామీ కూడా నెరవేర్చిన పాపాన పోలేదన్నారు అందుకని రాష్ట్ర ప్రజలు 2019 ఎన్నికల్లో వైయస్సార్ పార్టీ కి 151 స్థానాన్ని ఇవ్వడం జరిగిందన్నారు ప్రజలు ఇచ్చిన మెజార్టీని దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ఇచ్చిన హామీలను నెరవేర్చడం జరిగింది అన్నారు ముఖ్యంగా ఓట్లు వేయని విద్యార్థుల భవిష్యత్తు కోసం నాడు నేడు ద్వారా పాఠశాల అభివృద్ధి విద్యాభివృద్ధిలో భాగంగా ఇంగ్లీష్ మద్యమాన్ని ప్రవేశపెట్టి పేద ప్రజల పిల్లలు ఇంగ్లీష్ చదువుకునే విధంగా కృషి చేయడం జరిగిందన్నారు ముఖ్యంగా డ్వాక్రా మహిళల రుణాల మాఫీలు నాలుగు దశల్లో మాఫీ చేయడం జరిగిందని విద్యార్థులకు అమ్మఒడి విద్యా జీవన ఇలాంటి పథకాలు అందించి విద్యాభివృద్ధి చేయడం జరిగిందన్నారు గ్రామాల్లో గ్రామ వాలంటీర్ వ్యవస్థ వార్డులలో వార్డు వాలంటీర్ వ్యవస్థను తెచ్చి నేరుగా ప్రజల వద్దకే పాలన సాగించి గ్రామ స్వరాజ్య స్థాపనకు కృషి చేయడం జరిగిందన్నారు ఇంత ప్రజలకు మా ప్రభుత్వం చేస్తుంటే మామకి వెన్నుపోటు పొడిచిన నారా చంద్రబాబు నాయుడు మాయమాటలు చెప్పి ప్రజలు వంచించే విధంగా బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ అనే కార్యక్రమంతో ప్రజలలోకి వచ్చి మభ్యపెట్టి గెలవాలని చూస్తున్నారన్నారు ప్రజలు టిడిపికి ఓటు వేస్తే తమ కాలును తామే నరుక్కున్నట్టు ఉంటుందన్నారు అందుకనే ప్రజలంతా అప్రమత్తంగా ఉండి 2024 ఎన్నికల్లో టిడిపిని ఓడించాల్సిన అవసరం ఉందన్నారు వైసీపీని మరలా గెలిపిస్తే సంక్షేమం అభివృద్ధిని రెండు కళ్ళుగా భావించి రాష్ట్రాన్ని దేశంలోనే ప్రథమ స్థానంలో నిలపడం జరుగుతుందన్నారు నిన్నటికి నిన్న పీలేరులో జరిగిన టిడిపి బహిరంగ సభలో చంద్రబాబు నాయుడు వయసుకు మించిన మాటలు మాట్లాడడం జరిగిందన్నారు.

2లో

భక్తుల నెత్తిన శఠగోపం

ఒకపక్క దీపాలు.. మరోపక్కదారాలు..

నిలువునా మోసపోతున్నా.. - చోద్యం చూస్తున్న పోలీసులు



విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ఒక పక్క దీపాలు... మరో పక్క పసుపుదారాలు.. భక్తులను ఏ విధంగా ముంచాలో ఆ విధంగా ముంచేందుకు దళారులు చేయని పనులు లేదు..ఉదయం నుంచి ఒక పక్క కల్తీదీపాలు మరో పక్క పసుపుదారాలు వీటిని భక్తులకు అంటగడుతూ వేలాది రూపాయిలను భక్తుల నుంచి నిలువునా దోచేస్తున్నారు. దారాలు కడితే బిడ్డలు పుడతారని, దీపాలు పెడితే కోరిన కోర్కెలు తీరతాయని నకిలీ మాటలతో బురిడీ కొట్టించి టోపి పెడుత ున్నారు. ఇక ఆలయానికి వచ్చి భక్తులు ఖచ్చితంగా దీపాలు పెట్టాలని, దారాలు కట్టాలని లేదంటే

2లో

నరేంద్రమోడీ ఆంధ్రా కేడీగా

మిగిలిపోతారు..!

- వెంకన్న సాక్షిగా ప్రత్యేక హెూదా హామీ గాలికి

- జగన్మోహన్ రెడ్డిది అలీబాబా దొంగల పార్టీ

- పిసిసి అధ్యక్షురాలు షర్మిల

వివరాలుమెయిన్‌లో

దోచుకున్నది పెద్దిరెడ్డి అయితే... నిందలు దళిత ఎమ్మెల్యేకా

సత్యవేడు నియోజకవర్గంలో అభివృద్ధిని పరిచయం చేసిన ఏకైక ఎమ్మెల్యే నేనే : కోనేటి ఆదిమూలం

విశాలాంధ్ర- పుత్తూరు టౌన్ : మనకు స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అయినా దళితలకు విలువ లేదా నియోజకవర్గంలో 25వ తేదీ 26వ తేదీ నేను ఉండగా నాకు తెలియకుండా మీటింగ్లు పెట్టాల్సిన అవసరం ఏమి వచ్చింది అదేవిధంగా 27వ తేదీలో నియోజకవర్గంలో జరగవలసిన ఆత్మ సమ్మేళన మీటింగ్ తిరుపతిలో జరపవలసిన అవసరం ఎందుకు వచ్చింది. నాకు సమాచారం లేకుండనే దళితులకు భోజనం, కారు పంపిస్తే ఎక్కడికైన వస్తారు అనే చులకననా సత్యవేడు నియోజకవర్గంలో ఉన్నటువంటి 7 గ్రామాలలో గడపగడప ప్రోగ్రాం పూర్తి చేసిన ఏకైక వ్యక్తి ప్రతి గ్రామంలో రాత్రి అనక పగలనక, వాననక,ఎండనక తిరిగిన ఘనత ఆదిమూలానికి దక్కుతుంది అనడం సందేహం లేదు మండలంలో ఎమ్మార్వో గాని, ఎంపీడీవో, ఎమ్మార్వో ,పోలీస్ అధికారులు అడిగిన చెప్తారు ఎమ్మెల్యే ఆదిమూలం ను సత్యవేడు స్థానం నుంచి తప్పించి ఎంపీ గురుమూర్తిని సమన్వయకర్తగా ఆ పార్టీ అధిష్టానం నియమించి, తిరుపతి పార్లమెంట్ స్థానానికి సమన్వయకర్తగా ఆదిమూలమును నియమించడంతో ఎమ్మెల్యే ఆదిమూలం అసంతృప్తితో ఉన్నారు ఎంపీగా పోటీ చేసేందుకు ఇష్టం లేని ఆదిమూలం గత నెలలో నుంచి కినుకు వహించారు. ఈ నేపథ్యంలో నిన్న తిరుపతిలో జరిగిన వైసీపీ సత్యవేడు నియోజకవర్గం ఆత్మీయ సమ్మేళనానికి కూడ ఆహ్వానం అందలేదని మనస్తాపం వ్యక్తం చేశారు ఈ క్రమంలో ఆదిమూలం ఆదివారం మీడియా సమావేశం ఏర్పాటు చేసి తన ఆవేదన వ్యక్తం చేశారు.తాను సర్పంచ్ స్థాయి నుంచి ఎమ్మెల్యే స్థాయికి ఎదిగానన్నారు.ఈరోజు పార్టీలో ఉన్న జిల్లా నాయకుల అందరిలోనూ తానే సీనియర్ నని చెప్పుకొచ్చారు. 14 సంవత్స రాలు పార్టీ కోసం జెండా పట్టి ఎండనక వాననకఅహర్నిశలుశ్రమించానన్నారు. నియోజకవర్గంలో 700 గ్రామాల్లో ప్రతి గడప తిరిగి పార్టీని బలపేతం చేశానన్నారు.తన నియోజకవర్గంలో మంత్రి పెద్దిరెడ్డి ఆదేశాలతోనే అన్ని చేశాను అన్నారు. తన పాత్ర ఏమీ లేదని వివరించారు.తన నియోజకవర్గంలో గ్రావెల్లో ఇసుక దగ్గర నుంచి అన్ని పెద్దిరెడ్డి కనుసన్నలోనే జరిగాయని, కానీ చెడ్డ పేరు మాత్రం తనకి ఆపాదించారని ఆవేదన వ్యక్తం చేశారు.తనకు ఇష్టం లేకపోయినా ఎంపీ స్తానని పంపించారని తెలిపారు.తన నియోజకవర్గంలో

ఏడు మండలాలు ఉండగా ఆత్మీయ సమావేశానికి తిరుపతిలోనే నిర్వహించారని ఇది తన ఆత్మాభిమానం దెబ్బతీసింది అన్నారు.ఇతర జనరల్ నియోజకవర్గాల్లో ఇలా మీరు చేస్తారా అని పెద్దిరెడ్డిని ప్రశ్నించారు.కేవలం దళిత నియోజకవర్గం లోని ఇలా వ్యవహరించడం పార్టీ క్రమశిక్షణ రాహిత్యం కాదా అని ప్రశ్నించారు.మీరు ఎక్కడ సమావేశం పెడితే అక్కడికి నాయకులు రావాలని మీ ఉద్దేశమా ఇప్పటికే తనకు పార్టీ అన్నా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్న ఇష్టమని పేర్కొన్నారు తనమీద అభిమానంతో సీఎం జగన్మోహన్ రెడ్డి ఎంపీ స్థానానికి పంపించారని అందు ఆయన కృతజ్ఞతలు తెలుపుతున్నాను అన్నారు.ఈ ఐదేళ్ల కాలంలో తన వెంట నడిచిన నాయకులు కార్యకర్తలు మీడియాకు ధన్యవాదాలు తెలిపారు.

అర్జునుడు కాదు.... ఔరంగజేబు కంటే క్రూరమైన వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి

ముఖ్యమంత్రి పై ఫైర్ అయిన మాజీ మంత్రి అమరనాథ్ రెడ్డి

విశాలాంధ్ర- పలమనేరు : అర్జునుడు కాదు.... ఔరంగజేబు కంటే క్రూరమైన వ్యక్తి అని మాజీ మంత్రి అమరనాథ్ రెడ్డి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పై ఫైర్ అయ్యారు. శనివారం భీమిలీ లో జరిగిన వైస్సార్సీపీ సిద్ధం సభలో జగన్ మోహన్ రెడ్డి చేసిన ప్రసంగం పై మాజీ మంత్రి అమరనాథ రెడ్డి పలమనేరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్పందిస్తూ మీడియా సమావేశంలో మాట్లా డారు. జగన్ మోహన్ హన్ రెడ్డి ఏర్పాటు చేసిన బహిరంగ సభలో తనను తాను అర్జునుడు తో పోల్చుకున్నాడనీ అర్జునుడు ఎపుడు మా నాన్న చనిపోయాడు అని నాకు ఒక్క చాన్స్ ఇవ్వండి అని అడిగిందిలేదు. .ఇంకోటి సింపతి రాజకీ యాలు ఎప్పుడూ చేసిందిలేదు. .కోడికత్తి డ్రామా ఆడలేదు..పాండురాజు కుమారులు అయిదు మంది.. .ఈయన ఇక్కడ నేను ఒక్కడే కొడుకును మాతండ్రి చనిపోయాడు అని చెప్పి ప్రాధేయపడలేదు ఈరోజు తన చెల్లెలు మాట్లాడేటువంటి మాటలకు సమాధా నాలు చెప్పే పరిస్తితులలో ఆయన (జగన్)లేడు. అని ఘాటుగా విమర్శించారు .ఈ ఎంతసేపు నేను అర్జునుడు లాంటి వాడిని..నేను అభిమన్యుడు కాదు అని చెబుతున్నాడు.ఈయన అర్జునుడు కాదు ఔరంగ జేజు కంటే కౄరమైన వ్యక్తి అన్నారు .పూర్తిగా రాష్ట్రాన్ని దోచుకున్నటు వంటి వ్యక్తి....ఈ రాష్ట్రంలో అందరిపైన దౌర్జన్యాలు చేసి బెదిరించి రాజకీయాలు చేసినటు వంటి వ్యక్తి ఈయన తనను తాను అర్జునుడు తో పోల్చుకోవడం నిజంగా కూడా చాలా అన్యా యమన్నారు.మతాలపైన విశ్వాసం లేదు కొండ కు పోతే దేవుడికి దండం పెట్టడు... మీటింగ్ లో చూస్తే సిలువ లాంటి దానిపై నడిచిపోతాడు. అంటే మత విశ్వాసాలపై కూడా గౌరవం లేని వ్యక్తి..ఈ రాష్ట్ర ప్రజల విశ్వాసాన్ని కూడా పూర్తిగా పోగొట్టుకున్న వ్యక్తి అన్నారు.వాళ్ల కుటుంబం సభ్యులకు కూడా సమాధానం చెప్పలేనటువంటి పరిస్తితిలో జగన్ మోహన్ రెడ్డి ఉన్నరన్నారు ఓటమి కాదు.. ప్రజాతిరుగు బాటు ఊహించిన జగన్ ప్రజలు తరిమి కొడతారనే భయంతో తప్పుకుం టానంటూ కథలు చెబుతున్నాడన్నారు.2021లో.. నా వెంట్రుక కూడా పీకలేరు అన్నావ్. 2022లో.. నన్నే నమ్మండి అన్నావ్ 2023 లో.. మిమ్మల్నే నమ్ముకున్నా అన్నావ్. ఇప్పుడు 2024లో.. హ్యాపీగా దిగిపోతా అంటున్నావ్. ఇప్పటికిప్పుడు ఎన్నికలొస్తే దిగిపోవడానికి ఎంత మాత్రం ఆలోచించవని నిన్న జగన్ రెడ్డి చెప్పారన్నారు.జగన్ రెడ్డి గుర్తుంచుకోవాలి. ఓడిపోతారనే భయంతో దిగిపోతా అనడం లేదు. అస్తవ్యస్థమైన, దిక్కు మాలిన పాలనపై ప్రజల్లో వస్తున్న తిరుగుబాటును ఊహించి తప్పుకుం టున్నాడు. ముందే ప్రకటించి తప్పుకోకుంటే ప్రజలు తరిమి కొడతారనే భయం జగన్ రెడ్డిలో స్పష్టమైంది. దిగిపోయినా సంతోషమే అనడం వెనుకా భారీ కారణం ఉందన్నారు. ఐదేళ్లుగా.. ప్రజల్ని, ప్రజా వనరుల్ని దోచుకుని దాదాపు రూ.4 లక్షల కోట్లు దోచుకు న్నావు. ఆ డబ్బు మొత్తాన్ని సర్దుకోవ దానికి, ఎక్కడికక్కడ సెటిల్ చేసుకోవ దానికేనని ప్రజలందరికీ తెలుసు. మరోవైపు.. ఇప్పటికే దాదాపు రూ.10 లక్షల కోట్లకు పైగా అప్పులు చేశావ్ను ఈ రోజుకీ అప్పు పుట్టకుంటే.. జీతాలిచ్చే పరిస్థితి కూడా లేని స్థితికి రాష్ట్రాన్ని దిగజార్చావు. అధికారంలోకి వచ్చినప్పటి నుండి పెట్టుబ డుల్ని రాష్ట్రం నుండి తరిమేశారు. పెట్టుబడి పెట్టేందుకు వచ్చిన వారిపై బెదిరింపులకు దిగారు.జగన్ రెడ్డి ఇప్పటి వరకూ అనుసరించిన విధానా లతో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఎవరూ రారు.ఈ స్థితిలో రాష్ట్రాన్ని నడపడం ఎలాగో చేతకాదు.దాన్ని కవర్ చేసుకోవ డానికి.. దిగిపో తున్నా.. సంతోష ంగా దిగిపోతా అంటూ వాగుతున్నావ్.అసలు నిన్ను ఎప్పుడు గద్దె దించి రాష్ట్రాన్ని బాగు చేసుకుందామా అని ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు ఒక్క ఛాన్స్ అని నమ్మి అధికారం ఇచ్చినందుకు నష్టపో యింది చాలు అని ప్రజలంతా గద్దిస్తున్నారు.విద్యా వ్యవస్థను నాశనం చేసిందెవరు జగన్ రెడ్డీ అని ప్రశ్నించారు. రూ.4 కోట్లు ఇండియా టుడేకి ధారబోసి.. పెయిడ్ ప్రోగ్రాం ఏర్పాటు చేసుకున్నావ్.ఆ సభలో విద్యా వ్యవస్థ గురించి మాట్లాడడం మానేసి.. దిక్కుమాలిన రాజకీయ ప్రసంగాలిచ్చావ్. నాణ్యమైన విద్యలో 2018 నాటికి 3వ స్థానంలో ఉంటే ఇప్పుడు 19వ స్థానానికి పడిపోయిందన్నారు.2022-23కి గాను కేంద్రం విడుదల చేసిన 'ఫౌండేషనల్ లెర్నింగ్ మరియు న్యూమరసీ నివేదిక' ప్రకారం దేశంలో ఏపీ 29వ స్థానంలోకి దిగజారిందనేది నిజం కాదా? కేంద్ర ప్రభుత్వ అధీనం లోని 'అసర్' సంస్థ నివేదిక ప్రకారం 8వ తరగతి విద్యార్థులు 2వ తరగతి లెక్కలు కూడా చేయలేకపోతున్నారని వెల్లడించింది. ఇదేనా విద్యా వ్యవస్థను ఉద్ధరించడమంటే అని ప్రశ్నించారు.పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్య అందించే బెస్ట్ అవైలబుల్ స్కూళ్ల రద్దుకు సుప్రీం వరకు వెళ్లిన నువ్వా విద్యా వ్యవస్థను ఉద్ధరించింది. మాట్లాడే ముందు కాస్తైనా ఆలోచించు.. అవసరమైతే సిగ్గుపడు జగన్ రెడ్డీ అని ఎద్దేవా చేశారు

రాళ్ల దెబ్బలు తగులుతాయి: మంత్రి పెద్దిరెడ్డి

(మొదటి పేజీ తరువాయి) నాపై పాపాల పెద్దిరెడ్డి అని అలాగే ఉదయం ఇసుక తింటానని మధ్యాహ్నం మైన్స్ తింటానని సాయంత్రం ఇరిగేషన్ ప్రాజెక్టులు తింటానని అసత్య ఆరోపణలు చేయడం జరిగిందన్నారు నాపై ఆరోపణలు చేసే ముందుట వయసుకు మించిన మాటలు మాట్లాడాలని కోరుతున్నాం అన్నారు ఎవరికైనా నేను పాపం చేసినట్లు నిరూపించగలరా కోరుకునే కొద్ది ఇష్టాను సారంగా నాపై ఆరోపణ చేయడం తగదన్నారు ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నందు ఎంపీటీసీగా ఎంపీపీలుగా మున్సిపల్ చైర్మన్ ను ఓడించిన ఆయనకు బుద్ధి రాలేదు అన్నారు. ఈసారి 2024 ఎన్నికల్లో జిల్లాలో అన్ని స్థానా లను ఓడించడం జరుగుతుందని తెలిపారు. ఇదేవిధంగా నాపై ఆరోపణలతో మాట్లాడితే వైసిపి నాయకులు కార్యకర్తలు రాళ్లతో కొట్టే అవకాశం ఉంటుందని హెచ్చరించారు ఏదైనా నేరుగా పోటీపడి గెలవాలి గాని వ్యక్తిగత దూషణలు చేయడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎంపీ రెడ్డప్ప జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీనివాసులు మున్సిపల్ చైర్మన్ హలీం భాష మండల ఎంపీపీ భాస్కర్ రెడ్డి నియోజవర్గ పరిశీలకులు జింక చలపతి పీకేఎం అభివృద్ధి చైర్మన్ వెంకట్ రెడ్డి యాదవ్ జానపద కళలు చైర్మన్ కొండవీటి నాగభూషణం కమిషనర్ నరసింహ ప్రసాద్ రెడ్డి తాసిల్దార్ సీతారామ తతలు పాల్గొన్నారు.

భక్తుల నెత్తిన శఠగోపం

(మొదటి పేజీ తరువాయి) అరిష్టమంటూ మాయమాటలు చెప్పి భక్తులకు అంటగట్టేస్తున్నారు. ఇక్కడ ఏ దుకాణం చూసినా గడ్డి, వసుపుకొమ్ములు, చెత్తాచెదారం ఇవన్ని పెట్టి రూ.100 నుంచి రూ.300 వరకు లాగేస్తున్నారు. పొద్దుపొద్దున నుంచి రాత్రి పొద్దుపోయే వరకు ఇదే తంతు.. ఏ గేటు చూసినా ఏ మున్నదన్నట్లు, నాలుగు ప్రధాన గేట్ల వద్ద వీరి గలిజు బాగోతమే.. అధికారుల కళ్లెదుటే పోలీసుల సాక్షిగా దోపిడీ జరుగుతున్నా ఒక్కరంటే ఒక్కరు పట్టించుకున్న పాపాన పోలేదు. పేరుకు మాత్రం శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఎస్పీఎఫ్ వీరి గురించి ఎంత తక్కువ చెప్పుకుంటే అంత మంచిది. ఆలయంలో అవాంఛనీయ సంఘటనలు జరిగినా, భక్తులను ఎవరైనా మోసం చేసినా, మరేమైనా ఇబ్బందులు వచ్చినా వీరిని ఉపయోగించుకుం టుం టారు. కానీ ఆలయానికి రావడం, పోవడం అనవసర విషయాల్లో తలదూర్చడం, అందరితో గొడవలాడటం ఇదీ వీరి ప్రధాన విధిగా మారిపోయిందనే విమర్శలు... ఇక ఆలయంలో జరిగే మోసాల గురించి ప్రశ్నించే వారెవరుంటారు? మోసమే ఒక వ్యాపారంగా ఆలయం వెలుపల పెట్టుకున్న దుకాణాలను అధికారులు, పాలకులు ఎందుకు తొలగించలేకపోతున్నారు? శ్రీకాళహస్తీశ్వరాలయానికి నిత్యం తమిళ నాడు, కర్నాటక తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా వివిధ రాష్ట్రాల నుంచి వేల సంఖ్యలో భక్తులు వస్తుంటారు. వీరిలో చాలా మంది ఆలయంలో జరిగే రాహుకేతు పూజల కోసమే వస్తుంటారు. అయితే ఒకసారి వస్తే తిరిగి ఆలయానికి రావాలంటేనే భక్తులు బిత్తరపోయేలా ఇక్కడ కొందరు వ్యవహరిస్తున్నారు. ఏదో విధంగా భక్తులను నిలువునా మోసం చేసేస్తున్నారు. భిక్షాల గాలిగోపురం వద్ద కాశీవిశ్వనాధుని ఆలయం వద్ద నకిలీ నేతి దీపాలను భక్తులకు అంటగట్టి వారి నుంచి వందలాది రూపాయిలు లాగేస్తున్నారు. తేరువీధిలోని సూపర్‌బజార్ సర్కిల్ నుంచి పలువురు దళారులకు నిత్యం ఇదే తంతుగా మారిపోయింది. బస్సులు, కార్లు రావడమే తరువాయి అన్నట్లు భక్తులు దిగిన వెంటనే వారిని సులభంగా బురిడి కొట్టించేస్తున్నారు. ఇక్కడ దళారులు ఏర్పాటు చేసుకున్న దుకాణాల్లో ఎక్కడ చూసినా పసుపుదారాలు, కల్తీ దీపాలు కనిపిస్తుంటాయి. సాధారణంగా ఆలయంలోకి దీపాలు వెలిగించే సంస్కృతికి ఎప్పుడో ఫుల్‌స్టాప్‌పెట్టారు. కానీ ఈ విషయం తెలియని భక్తులు దళారుల చేతిలో మోసపోతున్నారు. భిక్షాలగాలిగోపురం సమీపంలోని మర్రిచెట్టుకు పసుపుదారాలు కట్టాలని ఆలయంలో ఇదో ఆచారమని నమ్మబలికి భక్తులు నుంచి దారాలు కట్టిస్తున్నారు. చెట్టు మొత్తం పసుపుదారాలతో నిండిపోయి ఉంది.

పట్టించుకోని అధికారులు: దీపాలు విక్రయించే వారిలో సగం మంది అధికార పార్టీలో వారే కావడంతో అధికారులు చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలున్నాయి. అంతేకాకుండా వారికి సంబంధించిన వ్యక్తులను ఏర్పాటు చేసి నకిలీ నేతి దీపాలు విక్రయిస్తున్నారని భక్తులు చెబుతున్నారు. భక్తులను మోసం చేయడమే తమకు ఒక వ్యాపారంగా మార్చుకుని ఇక్కడ వందల మంది బతుకుతున్నారు. ఇలాంటివారిపై కఠినంగా వ్యవహరించి వారిలో మార్పు తీసుకురావడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారనే విమర్శలున్నాయి. బతికేందుకు ఎన్నో మార్గాలున్నప్పటికీ ఇలా దూర ప్రాంతాల నుంచి ఆలయానికి వచ్చే వారిని నిలువునా ముంచేయడం వారు ఇదేం దోపిడీ అంటూ తిట్టుకుంటూ వెళ్లడం నిత్యం పరిపాటిగా మారిపోయింది. ఆలయంలో భద్రతా సిబ్బంది, ఎస్పీఎఫ్ పేరుకు మాత్రమే అన్నట్లు తయారైపోయింది. ఉన్న భద్రతా సిబ్బంది మొత్తం ప్రైవేటు వారు కావడంతో వీరంటే ఎవరికి భయం లేదు. పైగా దినదినగండంగా బతుకులు నెట్టుకొస్తుంటారు. మొదట్లో పోలీసు శాఖ ఆధ్వర్యంలో కొన్ని సార్లు కఠిన చర్యలు తీసుకున్నా ఆ తర్వాత వారు కూడా పట్టించుకున్న పాపాన పోలేదు. ఇప్పటికైనా దేవాదాయధికారులు స్పందించి నేతిదీపాలు, పసుపు దారాలు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా కేసులు సైతం నమోదు చేయించాలని పలువురు కోరుతున్నారు.

ధనంజయ గౌడ్ మృతికి మాజీ మంత్రి సంతాపం

విశాలాంధ్ర-పలమనేరు: పలమనేరు మండలంమండిపేట కోటూరు గ్రామానికిచెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు ధనుంజయ గౌడు అకస్మిక మృతి పట్ల మాజీ మంత్రి అమర్నాథరెడ్డి తన సంతాపాన్ని తెలియజేశారు. మండల తెలుగు దేశం పార్టీ నాయకులుతో కలిసి ధనుం జయ భౌతికకాయానికి పూలమాలలో వేసి ఆయన ఆదివారం నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబీలను ఓదార్చి తన సానుభూతిని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులుజగదీష్ నాయుడు, హరి,గోపాల్ నాయుడు, దాము నాయుడు, గిరి,జగన్నాథం, చంద్రబాబు, బాలాజీ, మూర్తి, లింగయ్య, శేషాద్రి, గురు మరియు మాజీ ఎంపీపీ గీత తదితరులు పాల్గొన్నారు.

టిడిపి సీనియర్ నేత మృతి

విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు: తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత మాజీ రాష్ట్ర రైతు అధ్యక్షుడు పాచిగుంట మనోహర్ నాయుడు మృతి చెందారు ఈయన తెలుగుదేశం పార్టీలో నిస్వార్థంగా పనిచేశారు తొలినుంచి తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ఎంతగానో కృషి చేశారు ఈయన గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం నాడు సీఎంసీలో తుది శ్వాస విడిచారు పార్థివ దేహాన్ని స్వగ్రామమైన పాచిగుంటకు తరలించారు.

భూమన అభినయ్ విజయం కోసం సమిష్టిగా పనిచేస్తాం..

- ఆత్మీయ సమ్మేళనంలో ప్రకటించిన తిరుపతి వైద్యులు
- నాకు పదవి ఇచ్చి ప్రోత్సహించిన భూమన కుటుంబానికి రుణపడి ఉంటా: మేయర్ శిరీష

విశాలాంధ్ర-తిరుపతి: రానున్న ఎన్నికల్లో తిరుపతి అసెంబ్లీ నియోజక వర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి గా బరిలో దిగనున్నభూమన అభినయ్‌ని భారీ మెజారిటీతో గెలిపించు కుంటామని తిరుపతి వైద్యులు ప్రకటించారు. తిరుపతి లో ఆదివారం రాత్రి జరిగిన వైద్యుల ఆత్మీయ సమావేశంలో వైద్యులు మాట్లాడారు. వైద్య రంగంలో ఉన్న శిరీష కు మేయర్ పదవి, సిపాయి సుబ్రమణ్యం కు ఎమ్మెల్సీ పదవి ఇచ్చి, వైద్యులను గుర్తించిన ఏకైక పార్టీ, వైఎస్సార్ సీపీ అన్నారు. అందువల్ల ఈ ఎన్నికల్లో తిరిగి పని చేసి గెలిపించు కోవాలని తీర్మానించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వైద్య రంగంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం, ప్రాధాన్యత ఇవ్వడం సంతోషకరమన్నారు. టీటీడీ చైర్మన్ గా, తిరుపతి ఎమ్మెల్యేగా భూమన కరుణాకర రెడ్డి తమ వైద్యుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించారని తెలిపారు. అదేవిధంగా కరోనా సమయంలో తనకే కరోనా వస్తే, రుయా ఆసుపత్రిలో వైద్య సేవలు తీసుకోవడం ద్వారా రుయా ఆసుపత్రి స్థాయిని మరింత పెంచారని తెలిపారు.భూమన అభినయ్ ఆలోచనలతోనే తిరుపతి అభివృద్ధి సాధ్యమైందని, భూమన అభినయ్ ని గెలిపించు కోవడం అందరి బాధ్యతగా అన్నారు. అందరికీ అందుబాటులో వుండే భూమన అభినయ్ కి మద్దతు ఇస్తామని ప్రకటించారు. ఆసుపత్రుల వద్ద ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించేలా ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేసుకోవాలని నిర్ణయించి వచ్చారు.

భూమన అభినయ్ విజయానికి కృషి చేద్దాం...శిరీష: తనకు మేయర్ పదవి ఇచ్చి ప్రోత్సహించిన భూమన కరుణాకర రెడ్డి కి రుణ పడి ఉంటానని డాక్టర్ శిరీష అన్నారు. అదే విధంగా తనకు పదవి రావడం వెనుక భూమన అభినయ్ పాత్ర ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో భూమన అభినయ్ ను గెలిపించు కోవడమే లక్ష్యం గా పనిచేస్తానని, చేద్దామని అన్నారు. తిరుపతిని దేశంలోనే ఆదర్శ నగరంగా తీర్చిదిద్దిన భూమన అభినయ్ ని గెలిపించు కుంటే మరింత అభివృద్ధి

పాత్రికేయులకు అండగా ఉంటాం

-జనసేన నేత వినుత కోటా

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: నిత్యం ప్రజా సమస్యల కోసం పోరాటం చేసే పాత్రికేయులకు అండగా ఉంటామని జనసేన పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి వినుత కోటా భరోసా ఇచ్చారు. శ్రీకాళహస్తి పట్టణంలోని రోటరీ క్లబ్ లో ఆదివారం ఆమె పాత్రికేయులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని సమస్యల గురించి వినుత పాత్రికేయులతో సంభాషించారు. అదేవిధంగా పాత్రికేయులు ఎదుర్కొంటున్న సమ స్యలపై చర్చించారు. జనసేన పార్టీ భాగస్వామ్యంతో ఏర్పడే ప్రభుత్వంలో మీడియా ప్రతిని ధులకు పూర్తి స్థాయిలో స్వేచ్ఛ కల్పిస్తూ... అన్ని రకాలుగా అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పాత్రికేయులకు గేటెడ్ కమ్యూనిటీ తరహాలో ఇళ్లు నిర్మించి ఇస్తామన్నారు. మీడియా ప్రతినిధుల పిల్లల చదువులు కార్పొరేట్ స్థాయిలో ఉచితంగా అందిస్తామన్నారు. ప్రతి మీడియా ప్రతినిది కుటుంబానికి ప్రభుత్వం తరపున కార్పొరేట్ స్థాయిలో రూ.25 లక్షల జీవిత బీమా కల్పిస్తామన్నారు. నెలసరి నిత్యావసర వస్తువుల కొరకు ఫుడ్ కూపన్లు అందిస్తామన్నారు. ప్రతి నెలా మీడియా సోదరులకు రవాణా సదుపాయం కోసం పెట్రోల్ ఖర్చులు ఇస్తామన్నారు. పాత్రికేయుల ఇళ్లలో చదువుకున్న యువతకి ఉచితంగా శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. జనసేన పార్టీకి, పవన్ కళ్యాణ్ కు పూర్తిగా మద్దతు తెలిపి విజయానికి పూర్తిగా సహకరించాలని వినుత కోటా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దండి రాఘవయ్య, తోట గణేష్, కిరణ్ కుమార్, పేట చంద్ర శేఖర్, చిన్నతోటి నాగరాజు, భాగ్యలక్ష్మి, రవి కుమార్ రెడ్డి, కావలి శివకుమార్, పేట చిరంజీవి, వాకాటి బాలాజీ, రాజేష్, సురేష్, లక్ష్మి, రాజ్యలక్ష్మి, కవిత, భాస్కర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

లెనిన్ శత వర్ధంతి సదస్సును జయపదం చేయండి

విశాలాంధ్ర -తిరుపతి: తిరుపతిలోని గంధమనేనిశివయ్య భవన్‌లో ఏఐఎస్ఎఫ్ టౌన్ ముఖ్యుల సమా వేశం హరి కృష్ణ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వచ్చి మాట్లాడుతున్న ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి చలపతి ఈ నెల 31న లెనిన్ శత వర్ధంతి సందర్భం గా ఎస్వీ యూనివర్సిటీ ఆర్ట్స్ బ్లాక్ ఆడిటోరియం లో సెమినార్ నిర్వహిస్తానుమాని ఈ సెమినార్ కి ముఖ్య వక్తగా వీక్షణ సంపాదకులు లు ఎన్. వేణుగోపాల్ గారు ప్రసంగిస్తారు.. కావున ఈ సమావేశమునకు విద్యార్థులు, యువకులు, ప్రజాస్వామ్య వాదులు పెద్ద ఎత్తున పాల్గొని జైప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉదయ్ కుమార్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శి లు నవీన్, ప్రవీణ్, వినయ్, ప్రసాద్, శివ, సురేష్, సంతోష్, రమేష్, శీను తదితరులు పాల్గొన్నారు.

ఎంజీఎం ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఎంజీఎం ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆదివారం శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ శిబిరంలో ఆలయంలో పనిచేసే సిబ్బందికి ఎంజీఎం ఆస్పత్రి వైద్యులు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మం దులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జునప్రసాద్, డిప్యూటీ ఈవో వెంకటసుబ్బయ్య, ఎంజీఎం ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టిడిపి అధికారంలోకి రాగానే

ఉపకులాల వారీగా నిధులు కేటాయింపు

- నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు పరంధామయ్య

విశాలాంధ్ర- సత్యవేడు:టిడిపి అధికారంలోకి రాగానే ఉపకులాల వారీగా నిధులు కేటాయింపు జరుగుతుందని సత్యవేడు నియోజ కవర్గ బిసి సెల్ అధ్యక్షులు పరంధామయ్య చెప్పారు.టిడిపి రాష్ట్ర హైకమాండ్ పిలుపుమేరకు ఆదివారం సత్యవేడులో బీసీ సెల్ అధ్యక్షులు పరంధామయ్య అధ్యక్షతన జయహో బీసీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథులుగా టిడిపి మాజీ ఎమ్మెల్యే హేమలత, నియోజకవర్గ ఇన్చార్జ్ హెలెన్,జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ సుందరరామిరెడ్డి,మాజీ ఎంపీపీ మస్తాన్ తదితరులు హాజర య్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు పరం ధామయ్య మాట్లాడుతూ ప్రస్తుత వైసిపి పాలనలో బీసీ వర్గాలకు తీరని ద్రోహం జరిగిందన్నారు.బీసీల సంక్షేమం కోసం ఎటువంటి ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించిన దాఖలాలు లేవు అన్నారు .అయితే బీసీలకు సముచిత స్థానం కల్పించడంతోపాటు,వారి ఆర్థిక ఉన్నతకి తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే చర్యలు చేపడుతు ందని ఇప్పటికే నారా లోకేష్ ప్రకటించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఇందులో భాగంగానే రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బీసీల కోసం ప్రత్యేక మేనిఫెస్టోను టిడిపి ప్రకటిస్తుందన్నారు.దీంతోపాటు అధికారం చేపట్టగానే బీసీలకు పర్మనెంట్ కులధ్రువీకరణ పత్రాలను కూడా అందిస్తుందన్నారు.ఈ నేపథ్యంలోనే బీసీ సమస్యలను తెలుసుకోవడానికి జనవరి 4 నుంచి జయహో బీసీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు.అయితే రానున్న ఎన్నికల్లో వైయస్ ఆర్సీపీ ప్రభుత్వాన్ని సాగనంపడానికి బీసీ వర్గాలందరూ సంఘటి తంగా పోరాడాల్సిన తరుణం ఆసన్నమైంది అన్నారు .తద్వారా టిడిపిని అధికారంలోకి తీసుకొచ్చి చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రిగా చూడాల్సిన అవసరం ఉందన్నారు.అంతకు మునుపు టిడిపి నియోజవర్గం ఇంచార్జ్ డాక్టర్ హెలెన్ నాయకులతో కలిసి గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిం చారు .తదన ంతరం జయహో బీసీ,ఐక్యమత్యం వర్ధిల్లాలి అంటూ పలువురు బీసీ నాయకులందరూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ కార్యక్ర మంలో పార్లమెంటు బిసి సెల్ అధ్యక్షులు సదాశివం,మహిళా అధ్యక్షు రాలు వరలక్ష్మి,రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మునుస్వామి యా దవ్, స్థానిక టిడిపి పట్టణ అధ్యక్షులు షణ్ముగం,నాగలాపురం టిడిపి అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్,శివ,నరేంద్ర,చిట్టేటి పృథ్వీ, వెంకటే శ్వర్లు బాలసుబ్రమణ్యం,దయానిధి,గోవింద చౌదరి,వెంకట కృష్ణయ్య,సురేష్ కుమార్,పలువురు నాయకులు పాల్గొన్నారు.

కార్మికులారా చైతన్యం కావాలి

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : కార్మిక చైతన్య బస్సు యాత్రలో భాగంగా పుత్తూరు తహసిల్దార్ కార్యాలయం ముందు భవన నిర్మాణ కార్మికులు, ఆటో రంగ కార్మికులు అసంఘటిత, సంఘటిత కార్మికులు నాయకులతో చిత్తూరు పార్లమెంటు టిఎన్టియుసి అధ్యక్షులు రావిళ్ళ మాధవ నాయుడుఆధ్వర్యంలో సమావేశము జరిపి ఈ రాష్ట్రంలో ఈ సైకో జగన్ ప్రభుత్వంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలోనీ కోటి 53 లక్షల మంది కార్మికులకు అన్ని విధముల అన్యాయం చేసి వారి పొట్ట కొట్టడం జరిగింది, కార్మికుల సమస్యలు తీరి వారు సుఖంగా ఉండాలంటే రాబోయే ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటు వేసి చంద్రన్న సీఎం చేస్తే గాని ఈ రాష్ట్రం బాగుపడదని , అందుకుగాను రాబో యే ఎన్నికలలో తెలుగుదేశం కు ఓటు వేసి చంద్రన్నను గెలిపిస్తే బాగుం టుందని తెలపడం అయినది ఈ కార్యక్రమంలో రాష్ట్రటిఎన్టియుసి అధ్యక్షులుగొట్టిముక్కలరఘురామరాజు చిత్తూరు పార్లమెంటు టిఎన్టియుసి అధ్యక్షులు రావిళ్ళ మాధవ నాయుడు, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జీవరత్నం నాయుడు, ధనపాల్ టిఎన్టియూసీ రాష్ట్ర నాయకులు జిల్లా నియోజకవర్గ నాయకులు అన్బు, నాగేంద్ర, రాజేంద్ర, హమీద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతికి నివాళులు అర్పించిన పులివర్తి వినీల్

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి నియోజకవర్గం చంద్రగిరి మండలం పనపాకం పంచాయతీ అరిగిలవారిపల్లి గ్రామానికి చెందిన జయంతి కుమార్తె ప్రశాంతి మృతి చెందిన విషయం నాయకుల ద్వారా తెలుసుకున్న చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు చంద్రగిరి నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ నాయకులతో కలిసి ప్రశాంతి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపి మండల అధ్యక్షులు పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు, జిల్లా ఉపాధ్యక్షులు గౌస్ బాషా, రమేష్, నాగభూషణం, టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

బోడిగుట్టవారిపల్లెలో పసుపుమయమైన పశువుల పండుగ సంబరాలు

తమ నాయకులను భుజానికెత్తుకొని అభిమానులు ఊరేగించారు

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి మండలం పనపాకం పంచాయతీ బోడిగుట్ట వారి పల్లెలో జరిగిన పరుస పందాలో ఆ పల్లెంతా పసుపుమయమైంది. తమ అభిమాన నాయకులను తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు భుజానికి ఎత్తుకొని ఊరేగించారు. చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్, మండల పార్టీ అధ్యక్షుడు పల్లినేని సుబ్రమణ్యం నాయుడు ప్రజలకు అభివాదాలు చేశారు. పులివర్తి వినీల్ యువతలో ఉత్సాహం నింపారు. ఊరంతా జై నాని.. జైజై నాని అంటూ నినాదాలు చేస్తూ కేరింతలు కొట్టారు. రంకెలేస్తూ దూసుకుపోతున్న పోట్ల గిత్తలను నిలువరించేందుకు యువకులు పోటి పడ్డారు. చుట్టుపక్క గ్రామాల యువత జట్లుగా ఏర్పడి బరిలోకి దూసుకు వస్తున్న ఎడ్లకు కట్టిన పలకలను చేజిక్కించుకునేందుకు పోటీపడ్డారు. ఈ పంచాయతీలో పరుసుపందాలతో తెలుగుదేశం పార్టీ హవ ప్రస్ఫుటంగా కనిపించింది. చెదురు మధురు సంఘటనలు మినహా బోడి గుట్ట వారి పల్లి లో పరుస పందాలు ప్రశాంతంగా జరిగాయి.

హెల్పింగ్ హ్యాండ్స్‌చే దివ్యాంగులకు నిత్యావసర సరుకులు పంపిణీ

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ప్రముఖ సంఘసేవకుడు హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకుడు మునిర్ బాషా తల్లి అమినాబి శ్వర్గస్తురాలై 21 రోజులు అయిన సందర్భంగా ఆదివారం పూసల వీధిలోని వారి స్వగృహం వద్ద దివ్యాంగులకు అన్నదానం, నిత్యావసర సరుకుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొజ్జల సుధీర్‌రెడ్డి మాతృమూర్తి బొజ్జల బృందమ్మ విచ్చేసి మాట్లాడుతూ మూనిర్ బాషా ప్రతి నెల దివ్యంగులకి నిత్యావసర సరుకుల పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. వారి తల్లి అబినాబిని స్మరించుకుంటూ ఇటువంటి మంచి కార్యక్ర మం నిర్వహించడం, అందులో తానుకూడా పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. తమవంతు సహాయ సహకారాలు హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ వారికి ఎప్పుడూ ఉంటుందని వారు తెలిపారు. మునీర్ బాషా తల్లి ఆత్మకు శాంతి కలగాలని వారు కోరుకున్నారు. కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నాయకులు, హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

వేడుకగా జరిగిన పలమనేరు పరిరక్షణ సమితి 7వ వార్షికోత్సవం

విశాలాంధ్ర- పలమనేరు: పలమనేరు పట్టణంలో ప్రముఖ సేవా సంస్థగా పేరొందిన పలమనేరు పరిరక్షణ సమితి 7వ వార్షికోత్సవాన్ని ఆ సంఘం అధ్యక్షుడు కె.సుబ్రమణ్యం పిళ్ళై అధ్యక్షత న వేడుకగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ చేపట్టిన సేవా కార్యక్ర మాలను సభ్యులకు వివరించారు. సంఘం గౌరవాధ్యక్షులు ఆనంద బాబు మాట్లాడుతూ ప్రతి వ్యక్తి జీవితంలో కొంత సమయం, కొంత ఆదాయం సేవా కార్యక్రమాలకు కేటాయిస్తే జీవన సాఫల్యత లభి స్తుందని పేర్కొన్నారు. కార్యదర్శి నరసింహులు సంస్థ ద్వారా చేపట్టిన పలు సేవా కార్యక్రమాలను సభ్యులకు వివరించారు. పలమనేరు అసి స్టెంట్ డైరెక్టర్ ఆఫ్ సిరికల్చర్ కిషోర్ నాయక్, తహసీల్దార్ కుప్పు స్వామి, ఎంపీడీఓ విద్యాసాగర్, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శివన్న, డాక్టర్ మాధవి రాజారెడ్డి ప్రముఖులు డాక్టర్ ఆకుల గజేంద్ర ప్రసాద్, డిసిసి మాజీ అధ్యక్షులు సుధాకర్, ఎన్జీఓ సంఘం కార్యదర్శి జయమ్మ, గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగుల సమాఖ్య జిల్లా అధ్యక్షులు రమణ, శ్రీపురం సీతారామయ్య , రాచమడుగు సత్యప్రకాష్ , ఉపాధ్యాయురాలు ఇందిర తదితరులు పాల్గొని ప్రసంగిస్తూ పలమ నేరు పరిరక్షణ సమితి ద్వారా చేపడుతున్న సేవా కార్యక్రమాల వల్ల ప్రజలకు అనేక విధాలుగా మేలు జరగడమే కాక, పలువురికి స్ఫూర్తి గా నిలవడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో పలు రంగాలలో విశిష్ట సేవలందించిన ప్రముఖులైన డా.ఎం మాధవి రెడ్డి, డా.పి.రాజారెడ్డి, డాక్టర్ .ఎస్.సుశీల,జి శివన్న ఫారెస్ట్ రేంజ్ ఆఫీ సర్,శ్రీ. ఏ .వయని, ఎక్స్ సుబేదార్ మేజర్,కోనంగి గిరి ప్రసాద్, జీడిమకులపల్లి.చి. కె .లక్ష్మీ ప్రసన్న, స్పోర్ట్స్ విద్యార్థి, కె .కిషోర్ నాయక్ ,అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ సిరికల్చర్,వి. శంకరమ్మ మున్సి పాలిటీ స్వీపర్, డి విద్యాసాగర్ పలమనేరు ఎంపీడీవో, వల్లెమ్మ శేఖర్ ఏ ఎన్ ఎం, గంగవరం, కె.వేణు గోపాల్ పంచాయతీ కార్యదర్శి కలగ టూరు,షేక్ అఫ్రోజ్ కంప్యూటర్ ఆపరేటర్ గంగవరం అను వారికి జ్ఞాపికలు బహూకరించి వారు చేసిన సేవలను వివరిస్తూ పౌర సన్మా నం చేసి ఉత్తమ సేవా పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్ర మంలో పి.పి.ఎస్.కార్యవర్గ సభ్యులు విజయకుమార్ రెడ్డి, దేవా, పొన్నుడి, నారాయణ, విజయకుమార్, సుబ్రమణ్యం, రెడ్డెప్ప,దేవా ఆరీ ట్రీ,దొరస్వామి,శేఖర్,సాంబయ్య,పాండురంగయ్య పాల్గొన్నారు.

జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ జిల్లా సెక్రటరీగా రాము ఎన్నిక

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : తిరుపతి జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ జిల్లా సెక్రటరీగా శ్రీకాళహస్తి వాస్తవ్యులు అరుణ మెడికల్ రామును ఎన్నుకున్నారు. తిరుపతి పట్టణంలోని అసోసియేషన్ కార్యాలయం, ఫెడ్కాప్ బిల్డింగ్‌లో ఆదివారం జిల్లా అసోసి యేషన్ జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రెసిడెంట్, సెక్రటరీ, ట్రెజరర్ పదవిగాను ఎన్నికలు నిర్వహించగా, తిరుపతి జిల్లాలో ఉండే తిరుపతి అర్బన్, రూరల్, చంద్రగిరి, రేణిగుంట ,పుత్తూరు, సత్యవేడు, శ్రీకాళహస్తి, నాయుడుపేట, వెంకటగిరి, గూడూరు, సుళ్ళూరుపేట, బాకరపేట ప్రాంతాల కెమిస్ట్, డ్రగ్గిస్ట్ లు పాల్గొన్నారు. ఈ ఎన్నికల్లో తిరుపతి జిల్లా ప్రెసిడెంట్‌గా రత్నం, సెక్రటరీగా రాము, ట్రెజరర్‌గా నరసింహ రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం వీరందరిని అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. తదుపరి నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ జిల్లా యూనియన్, ప్రతి డ్రగ్గిస్ట్, కెమిస్ట్ సమస్యల పరిష్కారం కొసం, అసోసియేషన్ అభివృద్ధి కోసం పని చేస్తామని తెలిపారు.

అన్నదానానికి 50 బియ్యం బస్తాలు విరాళం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదానంకి శ్రీకాళహస్తి పట్టణం వాస్తవ్యులు భక్తుల కిరణ్ స్వర్ణలత, కుమారుడు తన్విష్ జన్మదిన సందర్భంగా అన్నదానానికి 50 బియ్యం బస్తాలను శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు సమక్షంలో దేవస్థానానికి విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీకాళహస్తి వాయు లింగేశ్వర దివ్య క్షేత్రానికి కిరణ్ స్వర్ణలత దంపతులు, వారి కుమారుడు తన్విష్ జన్మదిన సందర్భంగా అన్నదానానికి 50 బియ్యం బస్తాలను విరాళంగా అందజేశారని తెలిపారు. నిత్య అన్నదానంలో అనేకమంది భక్తులు అన్నదానంలో పాల్గొంటారని, ప్రతిరోజు సుమారు 7000 మంది అన్నప్రసాదాన్ని స్వీకరిస్తుంటారని, అటువంటి అన్నదానం కోసం 50 బియ్యం బస్తాలు ఇవ్వడం చాలా ఆనందకరమన్నారు. వారికి వారి కుటుంబ సభ్యులందరికీ కూడా తల్లి జ్ఞాన ప్రసూనాంబికా దేవి సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల చల్లని దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు. అన్నం పరబ్రహ్మ స్వరూపమని అన్ని దానాల్లో కూడా అన్నదానం గొప్పదైన దానం తెలియజేశారు. అనంతరం దాతలకు ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేయించి స్వామి-అమ్మవార్ల శేష వస్త్రాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు తోకల సుధాకర్, దాత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఊపందుకుంటున్న

టికెట్ల గోల...

దళితులకు అవమానం: ఎమ్మెల్యే ఆదిమూలం

విశాలాంధ్ర- బుచ్చినాయుడు కండ్రిగ : సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా టికెట్ల సర్దుబాటులో టికెట్లు ఆశించిన వారికి టికెట్లు దక్కకపోగా సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం నైరాశ్యం తో దళితులు నేటికీ గుర్తుకు వచ్చినట్లు ఆయన వ్యక్తం చేస్తున్న వైనం ప్రచార మాధ్యమాలలో జోరందుకుంటున్నది. దీనిపై సత్యవేడు నియోజకవర్గం దళితులు కొంతమంది నిరాశ నిస్పృహల మధ్య దళిత వర్గాలు దళిత మేధావులు దళితులకు ఒరిగింది నియోజకవర్గంలో ఏమీ లేదంటూ వారి మాటల్లో!....ఎండాకాలం ప్రారంభం అవుతున్న సందర్భంలోనే ఎన్నికల వేడి కూడా రాజుకుంటోంది. దాదాపు అ న్ని పార్టీలు దూకుడు పెంచాయి. ఎన్నికలు ముందస్తు వస్తాయా లేదా అన్న విషయం పక్కన పెడితే ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు రాజకీ య పార్టీలు కసరత్తులు పూర్తి చేసుకున్నాయి. ఇప్పటికే రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ టికెట్ల పంపిణీలు ఇన్చార్జిలు మార్చడం చోటు చేసుకున్న వైనం అందరికీ తెలిసిన విష యమే. కాంగ్రెస్ పార్టీ పాగా వేయాలని కాంగ్రెస్ పార్టీ పటిష్టమైన కేడర్ దీస్తున్నది తెలుగుదేశం జనసేనపార్టీ లు సంయుక్తంగా ఇప్పటికే ఆత్మీయ సమ్మేళనం పేరుతో సదస్సులను ప్రారంభించింది. లోలోపల ఎత్తుగడలకు పదును పెడుతోంది.దీంతో ఎన్నికల వాతావరణం వేడెక్కుతోంది. టికెట్ల కోసం ఎవరి ప్రయత్నా లు వారు చేసుకుంటున్నారు.ఈ సారి సిట్టింగ్‌లకే టికెట్ ఇస్తా రా లేక కొత్తవారికి కేటాయిస్తారా అన్నవిషయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం అంచన ప్రకారం ఒక్క అడుగు ముందుకు వేసి సిట్టింగ్‌లను మార్చి మరొకరి టికెట్ ఇచ్చే ప్రయత్నం చేసింది. దీంతో సత్యవేడు నియోజకవర్గంలో స్థానిక టికెట్ పై సిట్టింగ్ ఎమ్మెల్యే కోనేటి ఆమూలం అసంతృప్తి వ్యక్తం చేశారు ఇప్పుడు వాట్సప్ గ్రూపులలో హల్చల్ చేస్తున్న వైనం. దీంతో ఎన్నికల వాతావరణం వేడెక్కింది.సిట్టింగ్ ఎమ్మెల్యే ఆదిమూలం పయనం ఎటు ?: అసెంబ్లీ ఎన్నికల సమీపిస్తున్న వేళ సత్తి వేడు నియోజకవర్గం లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో టికెట్లు ప్రయత్నాలు ఆశావాహులు జోరు కూడా ఈటీవల ఊపొందు కున్నది. సత్యవేడు నియోజకవర్గంలో జరుగుతున్న స్థితిగతుల పై, బలమైన కేడర్ పై జరుగుతున్న అవమానాలపై ఎప్పటికప్పుడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానమునకు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లడంతో. సిట్టింగ్ ఎమ్మెల్యేను మారుస్తారని నాటి నుంచి ప్రచారం జోరు సాగింది. సిట్టింగ్ ఎమ్మెల్యే ఇన్నాళ్లు పార్టీకి సేవ చేస్తూ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసిన తమకు ఈసారి ఎన్నికల్లో మళ్లీ కూడా అధిష్టానం గుర్తించి టికెట్ ఇస్తుందని ఆశతో భ్రమి ంచి ప్రభుత్వం చేపట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని పథకాలను గడపగడపకు అందించి వంద శాతం

ముఖ్యమంత్రి దృష్టిలో పేరు ప్రఖ్యాతులు సంపాదిం చుకున్న సత్యవేడు శాసనసభ్యులు కోనేటి ఆదిమూలం కు ఆశ నిరాశగా మిగిలిపోయింది. అతని స్వరూపం నేటికి బట్టబయలైంది. సిట్టింగ్ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూ లం కు టికెట్ ఇవ్వకపోగా ఆయన ఆది వారం ప్రచారం మాధ్య మాలలో దళితులకు తీవ్ర అన్యాయం చోటు చేసుకు న్నదని విమర్శలు విమర్శలు చేస్తున్నారు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో దళితుల కు తీవ్రం అయిన అన్యాయం జరుగుతున్నదని విమర్శలు చేశారు. చేసిన విమర్శలపై సత్తి వేడు నియోజకవర్గంలో దళిత మేధావులు అంబేద్కర్ భావ జాలాలు కలిగిన వారు ఇప్పటికైనా సత్యవేడు ఎమ్మెల్యే కి దళితులు గుర్తు వచ్చారా అంటూ ఆరోప ణలు వస్తున్నాయి. సత్య వేడు నియోజకవర్గంలో ఏడు మండలాలలో ఎక్కడ కూడా దళిత గ్రామాలలో తనకంటూ వర్గాన్ని ఏర్పరచుకోకుండా అగ్రవ ర్ణాల వారికి కుమ్ముగాస్తు వారి చెంత చేరి దళితులకు చేయూతను అందిం చలేక పోవడమే కాక తనకు అన్యాయం జరిగిందని నేడు దళితులకు న్యాయం జరిగిందని దళితులపై ప్రేమ చూపడం సమయోచితమైన ఆలోచన దుశ్చర్య అంటున్నారు నియోజకవర్గ ప్రజలు విమర్శిస్తున్నారు. దళిత పక్షపాతిగా అంటున్న ఇతను దళితులను హీనంగా చూసిన దళితుడుగా మిగిలిపోయాడు ఎమ్మెల్యే. పాలించే సమయంలో అన్ని వర్గాల వారిని పలకరించి ఉంటే కష్టకాలంలో ఈ చెంత చేరి ఉండేవారు కదా అనే ప్రశ్న తలెత్తుతున్నది. ఇతని సీటు కోసం ధర్నాలు నిరసనలు చేసి ఉండేవారు నేటికీ అలాంటి ప్రయత్నం చేయలేదు నియోజకవర్గంలో అతనిపై తీవ్రమైన వ్యతిరేకం వర్గం ఏర్పడడానికి 'స్వయం కృతాపరాదమే' ఈ ఐదు సంవత్సరాల పరిపాలనలో ఇతర కంటూ ఒక వర్గం ఏర్పాటు చేసుకోలేదు. అగ్రవర్ణాల వారి అగ్రస్థానంలో నిలబెడ తారని ఆశతోనే రెడ్లకి చేయూతన ందించిన శాసనసభ్యుడిగా మిగిలిపో యారు. లబ్ధి పొందుకున్న వారు రోడ్డునపడేశారు.గత రెండు సంవత్సరాలుగా కొంతమంది ఆశావాహులు సామా జిక మాధ్యమాలలో ప్రచారం చేసుకుంటూ కొంత మంది పోయారు ఆశావాహులు వారి వారి సామర్థ్యా లతో గాడ్ ఫాదర్ తో పైరవులు చేసి ఎప్పటిక ప్పుడు తమ తమ గాడ్ ఫాదర్ ద్వారా అధిష్టానికి టచ్ లో ఉంటూ టిక్కెట్ కోసం పైరవీరులు చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీసుకు పోయి నటువంటి ప్రచారాలు మనం చూసి ఉన్నాము. రాష్ట్ర ముఖ్యమంత్రి రాజకీయ వ్యూహంలో ఆశావాహులు ప్రచార ఆర్భా టంతో 'కర్పూరం ల కరిగి పోయి మిన్న కుండిపోయారు, రాష్ట్ర ముఖ్యమంత్రి ఇటీవల నియోజకవర్గాల సీట్ల కేటాయింపులో సత్యవేడు సిట్టింగ్ ఎమ్మెల్యేలు తిరుపతి ఎంపీ అభ్యర్థిగా ప్రకటించారు. తిరుపతి ఎంపీ అభ్యర్థి మద్దిల గురుమూర్తి ని సత్యవేడు నియోజకవర్గ ఇన్చార్జిగా ప్రకటించారు. దీంతో ఆశావాహులు నిరాశతో నిశ్చ య స్థితులు ఉండిపోయారు. అధిష్టానం ఆదేశాల మేరకు సత్యవేడు ఇంచార్జి మద్ది ల గురుమూర్తి సత్యవేడు సిట్టింగ్ ఎమ్మెల్యే సమన్వయ పరుచు కుంటూ నియోజకవర్గంలో పరిచయ కార్యక్రమం చేపట్టాలని అతని పిలిచినప్పటికీ అతను మొహంచాటు వేశారని విమర్శలు ఉన్నాయి దీంతో ప్రస్తుత ఇన్చార్జి ఒకే ఒక్కడిగా నియోజకవర్గంలో ఏడు మండలాల్లో కార్యక ర్తలను సమన్వయ పరుచుకుంటూ తిరుపతి పట్టణంలోని కన్వర్షన్ 27వ తేదీ సమావేశ హాల్లో కార్యకర్తల పరిచయ వేదికను ఏర్పాటు చేసుకు న్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యే అసహనంతో రగిలిపోతు న్నారు. నియోజకవర్గంలో స్థానిక శాసనసభ్యులకు గౌరవం లేకుండా పోతున్నదని ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన దళితులకు చేసింది అంటూ ఏమీ లేదని విమర్శలైతే ఉన్నాయి సిట్టింగ్ ఎమ్మెల్యే పై ఈ ఎన్నికల నేపథ్యంలో కొంతమంది వ్యతిరేక వర్గం రాష్ట్ర అధిష్టానికి తీసుకు వెళ్లినట్లు పుకార్లు, షికార్లు చేశాయి దీనిపై ఎమ్మెల్యే టికెట్ పై ప్రభావం చూపింది . నియోజకవర్గంలో విమర్శలు తలెత్తుతున్నాయి. సత్యవేడు ఎమ్మెల్యే 'పయనం ఎటు...' ? వెల్లువిస్తున్నాయి . చివరకు ఎంపీ టికెట్ దక్కుతుందా. . ఎమ్మెల్యే సీటు పోతుందా.. అన్న ప్రశ్నలు దళిత మేధా వుల మెదడులో వేయ్యు ప్రశ్నలుగా మిగిలిపోయి ఉన్నాయి.... ఏదిఏమైనా నియోజకవర్గంలో రాజకీయ పరిణామాలతో రాజకీయ వాతావరణం వేడెక్కింది

జిల్లా వైఎస్ఆర్సిపి ప్రధానకార్యదర్శిగా ఆర్వీ సుబ్రహ్మణ్యం నాయుడు

విశాలాంధ్ర- పలమనేరు: పలమనేరు పట్టణానికి చెందిన ఆర్వీ సుబ్రహ్మణ్యం నాయుడును వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధానకార్యదర్శిగా నియమిస్తూ వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నుంచి నియమాపక ఉత్తర్వులు ఆది వారం అందాయి. గత కొన్నేల్లుగా ఆయన పార్టీకి చేసిన సేవల ను గుర్తించి పార్టీ ఈ పదవిని అందించింది. తనపై నమ్మకం ఉంచి జిల్లా స్థాయి కార్యదర్శిగా నియమించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి జిల్లాకు చెందిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట పార్లమెంట్ సభ్యులు మిథు న్ రెడ్డి ,పలమనేరు ఎమ్మెల్యే వెంకటే గౌడ, జెడ్పీ చైర్మన్ శ్రీనివా సులు, మరియు నియోజకవర్గ వైఎస్సార్సీపీ ముఖ్య నేతలకు తాను ఎన్నటికీ రుణపడి ఉంటానని ఈ సందర్భంగా ఆర్వీసుబ్రహ్మణ్యం నాయుడు తెలిపారు. జిల్లాలో వైఎస్ఆర్సిపి బలోపేతం కోసం తాను శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు.

కే జి ఎఫ్ తెలుగు కళా సమితి చే సత్కారం

విశాలాంధ్ర - పలమనేరు : కర్ణాటకలోని కే జి ఎఫ్ తెలుగు కళా సమితి వారు ఆదివారం నిర్వహించిన సంక్రాంతి సంబరాలకు ముఖ్య అతిథిగా హాజరైన తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు పి తులసీనాథం నాయుడును ఘనంగా సత్కరించారు. గత 54 సంవత్సరాలుగా తెలుగు కళా సమితి సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా తులసినాథం నాయుడు మాట్లాడుతూ తెలుగు భాషను, సంస్కృతిని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పలమనేరు జన విజ్ఞాన వేదిక నాయకులు యుగంధర్ బాబు, గిరిధరమూర్తి లు వండర్ సైన్స్ ప్రదర్శనను నిర్వహించి సభికులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించారు. వారిని తెలుగు కళా సమితి అధ్యక్ష కార్యదర్శులు ఈశ్వర ప్రసాద్, తిరుపతి ఉపాధ్యక్షులు జనార్దన్ రావులు ఘనంగా సత్కరించారు.

అబ్దుల్ సుభాన్‌ను సత్కరించిన పిపిఎస్ సభ్యులు

విశాలాంధ్ర - పలమనేరు: పలమనేరు పరిరక్షణ సమితి ఏడవ వార్షికోత్సవ సందర్భంగా వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సౌత్ ఇండియా మీడియా సెక్రెటరీ అబ్దుల్ సుభాన్ ను పలమ నేరు పట్టణ పరిరక్షణ సమితి సభ్యులు ఆదివారం దుశ్యాలువతో మెమొంటోను ఇచ్చి సత్కరిం చినారు. వరల్డ్ హ్యూమన్ రైట్స్ ద్వారా చేస్తున్న సాంఘిక సేవ కార్యక్రమాలకు అభినందించి సత్కరించినారు.అంతేకాకుండా వివిధ వర్గాలలో సేవలందించిన వారికి కూడా దుశ్యాలువలతో మెమొంటోలతో సత్కరించినారు పి.పి.ఎస్ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం, కార్యదర్శి నరసింహులు, దేవరాజులు,ఆకుల గజేంద్ర నాయుడు ఎ.న్జీ.వో.అధ్యక్షులు ఆనందబాబు అంతేకాకుండా 200 మందికి పైగా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

దుకాణంలో చోరీ రూ.3 లక్షల సిగరెట్లు మాయం

విశాలాంధ్ర- పుంగనూరు: పట్టణంలోని ప్రధాన రహదారి ఎం బి టి రోడ్డులో ప్రజలు నిత్యము రాత్రి 12 గంటల వరకు రాకపోకలు జరుగుతున్నప్పటికీ పోలీస్ స్టేషన్ అతి సమీపంలో ఉన్న దుర్వాసులు రెడ్డి సూపర్ మార్కెట్లో శనివారం రోజు రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు గడ్డపారతో దుకాణం డోరు ఎత్తి లోపలికి చొరబడి దుకాణంలో ఉన్న ఐదువేల రూపాయలు నగదు తో పాటు విలువైన దాదాపు మూడు లక్షల విలువగల సిగరెట్లు దోచుకుని వెళ్లడం జరిగిందని దుకాణ యజమాని పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది పోలీసులు దుకాణాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తానంతరం చోరీకి పాల్పడిన నిందితుల వివరాలు తెలియజేస్తామన్నారు.

జగన్ రెడ్డికి కౌంట్ డౌన్ మొదలైంది

ఇక మిగిలింది 74 రోజులు మాత్రమే

తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భాను ప్రకాష్

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : వడమాలపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మాట్లాడుతూ జగన్ రెడ్డిని ఓడించేందుకు జనం సిద్ధంగా ఉన్నారు..వైఎస్ఆర్‌సీపీ దురాగతాలకు ప్రజాకోర్టులో శిక్షపడే సమయం ఆసన్నమైంది.జగన్ రెడ్డి 4 ఏళ్ళ 9 నెలల కాలంలో ప్రజల్లోకి అడుగు పెట్టలేదు. ఎన్నికలు వస్తున్నందున నేడు జగన్ రెడ్డి 'సిద్ధం'తో బహిరంగ సభలు నిర్వహించి ప్రజలను మరోసారి మోసం చేసేందుకు సిద్ధమయ్యాడు.గత నాలుగునరేళ్లగా ఇలాంటి దౌర్జన్యాలు ఎన్నో చేస్తూ ప్రతిపక్షాలను అణచివేసి నేడు ఎన్నికలకు సిద్ధమవు తున్నాడు.ఆంధ్రప్రదేశ్‌ను పూర్తిగా నాశనం చేసిన పార్టీ వైకాపా. .ఇలాంటి పార్టీ ప్రజలకు అవసరం లేదు జగన్ రెడ్డి అహంకారానికి, వైఎస్సార్సీపీ అరాచక పాలనకు స్వస్తి పలికేందుకు రైతులు, యువత, ప్రభుత్వ ఉద్యోగులు అంతా సిద్ధమయ్యారు.ఒకవైపు ఎన్నికలకు తాము సిద్ధంగా ఉన్నామని జగన్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ నేతలు చెబుతుంటే, మరోవైపు ప్రజలు కూడా వారిని ఓడించేందుకు సిద్ధంగా ఉన్నారు.యుద్ధం మొదలైంది, అందుకె టీడీపీ సిద్ధమైంది.ఈ కురుక్షేత్ర ధర్మ యుద్ధంలో టీడీపీ-జనసేనలు గెలుస్తాయి.ఎన్నికల తర్వాత వైఎస్సార్‌సీపీ జెండా పూర్తిగా కనుమరుగవడం ఖాయం.

చంద్రన్న కార్మిక చైతన్య బస్సు యాత్ర ప్రారంభం

- జీడి నెల్లూరు టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ థామస్

విశాలాంధ్ర కార్వేటినగరం : కార్వేటినగరంలో ఆదివారం టిఎన్టియుసి ఆధ్వర్యంలో చంద్రన్న కార్మిక చైతన్య బస్సు యాత్ర కార్యక్రమాన్ని జిడి నెల్లూరు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ థామస్ ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ మాట్లాడుతూ 2024లో జరిగే ఎన్నిక లలో టిడిపి జనసేన కూటమి అఖండ మెజారిటీతో గెలుస్తుందని పేర్కొ న్నారు. వైసిపి పాలన అక్రమ కేసులు, అవినీతి తప్ప ఎక్కడ అభివృద్ధి శు న్యమన్నారు. టిఎన్ టియుసి రాష్ట్ర అధ్యక్షులు రఘురామరాజు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ఎక్కడ పడితే అక్కడ అక్రమాలు జరుగుతున్నాయని సామాన్యులు ఇసుక దొరకకుండా ఇల్లు కట్టే పరిస్థితి లేదన్నారు. యువతకు ఉద్యోగాలు లేక మద్యానికి బానిసలై రోగాల బారిను పడుతున్నారని,ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరభించారు.టిడిపి నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రాయల్ యాదవ్,ప్రధాన కార్యదర్శి రాజేంద్రరెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు రవి యాదవ్,మీడియా కోఆర్డినేటర్ కిషన్ చంద్, టిడిపి నాయకులు దామోదరం,త్యాగరాజు,సందాని,నిధి, చెంగల్రా యులు,తదితరులు పాల్గొన్నారు.

కొల్లగుంటలో టిడిపికి ఆదరణ

విశాలాంధ్ర - కార్వేటినగరం: మండలంలోని కొల్లాగుంట గ్రామం కొల్లగుంట దళిత కొల్లగుంట ఆదిఆంధ్ర వాడల్లో టిడిపికి మంచి ఆద రణ లభించిందని జీడీ నెల్లూరు ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ థామస్ అన్నా రు. ఆదివారం మి ఇంటికి బాబు థామస్, బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం కేశవులు జయచంద్ర ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ సందర్భంగా థామస్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం మాట్లాడితే కేసులు పెట్టడం, అవినీతికి పాల్పడడం తప్ప అభివృద్ధి లేదని విమర్శించారు. చంద్రబాబు విజన్ ఉన్న వ్యక్తిని 2024 లో జరిగే ఎన్నికలలో ముఖ్యమంత్రి కావడం సత్యమని జోష్యం చెప్పారు. వైసీపీలో అభ్యర్థులే కరువయ్యారని ఎద్దేవా చేశారు. వైసీపీ ప్రభుత్వంలో ఇసుక మాఫియా, గ్రావెల్ మాఫియా తప్ప అభివృద్ధి లేదన్నారు. నాకు ఒకసారి అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని కోరారు. కొల్లగుంట గ్రామం నుంచి కొన్ని కుటుంబాలు టిడిపి పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చంగల్ రాయులు, కార్యదర్శి రాజేంద్ర, జిల్లా రైతు సంఘ అధ్యక్షులు నాగేశ్వరరావు రాజు, మాజీ డి ఎల్ డి ఏ చైర్మన్ తిరుమల నాథ్, బిసి సంఘ అధ్యక్షులు రవి యాదవ్, నాయకులు బీగాల రమేష్ సోమశేఖర్ యాదవ్, సందాని, నిధి, మనోవ, తదితరులు పాల్గొన్నారు.

సత్య దేవునికి వెండి ఆభరణాలు బహుకరణ

విశాలాంధ్ర -చౌడేపల్లి: మండలం లోనిరాజనాల బండ ఆంజనేయస్వా మికి రూ 45 వేలు విలువచేసి వెండి ఆభరణాలు బహుకరించిన రావూరి గుణశేఖర్.సత్య ప్రమాణాలకు పేరుగాంచిన రాజనాలబండ ఆంజనే యస్వామి ఆలయా నికి వైసీపీ నాయకుడు రావూరి గుణశేఖర్, డాక్టర్ రియ తిరుపతి మంగళం పి హెచ్ సి మెడికల్ ఆఫీసర్ రాష్ట్ర మహిళా కమిషన్ మెంబర్ షేక్ రోకియా బేగం కుటుంబ సమేతంగా స్వామి వారికి తమ మొక్కులను చెల్లించుకున్నారు సుమారు 45 వేల రూపా యలు విలువగల వెండి కిరీటం కళ్ళు ఆభరణాలను వారి స్వామి వారికి సమర్పించారు. ఈ సంద ర్భంగా ఆలయ టెంపుల్ ఇన్స్పెక్టర్ భాను ప్రసాద్ ఆలయ ప్రధాన అర్చ కులు కృష్ణమూర్తి గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ మర్యాదలతో సత్కరించారు. ఈ కార్యక్ర మంలో గాజుల చంద్రశేఖర్ ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారిని దర్శించుకున్న రాష్ట్ర మహిళా కమీషన్ సభ్యులు

విశాలాంధ్ర-చౌడేపల్లి: రాష్ట్ర మహిళా కమిషన్ మెంబర్ డాక్టర్ షేక్ రోకియా బేగం ఆది వారం నాడు బోయకొండ గంగమ్మను కుటుంబ సమేతంగా దర్శించు కున్నారు. ఈ సందర్భంగా ఆమె పత్రిక విలేకరులతో మాట్లాడు తూ రాష్ట్రంలో మహిళలకు జగనన్న ప్రభుత్వం వచ్చాక ప్రాధాన్యత పెరిగిం దని మహిళల యొక్క రక్షణ భద్రత విషయంలో అనేక సంస్కర ణలను తీసుకురావడం జరిగిం దని. ఇది పూర్తిగా మహిళా పక్షపాతి ప్రభుత్వ మని రాష్ట్రంలో ఉన్న ప్రతి మహిళా ఈ ప్రభుత్వంలో చాలా సంతోషంగా ఉన్నారని తెలియజేశారు. బోయకొండ గంగమ్మ అంటే ఎంతో విశ్వా సమని ఆమెని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆలయ అభి వృద్ధి చాలా వేగవంతంగా జరి గిందని తెలియజేశారు. ఆమెకు ఆలయ అధికారులు మరియు ఎగ్జిక్యూ టివ్ ఆఫీసర్ చంద్రమౌళి ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. ఇక్కడ జరుగుతున్న పలు అభివృద్ధి పనులపై ఈవో చంద్రమౌళి ఆమెకు వివరించడం జరిగినది.

వైకాపా జిల్లా అధ్యక్షుడుగా వెంకటస్వామి

విశాలాంధ్ర-చౌడేపల్లి: మండలం లోని బోయ కొండ దగ్గర డిష్ సూరి కాంప్లెక్స్ నందు వైఎస్జ ఆర్సిపి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు వై వెంకట స్వామి ప్రధాన కార్యదర్శి సి చెన్నరయుడు జాయిం ట్ సెక్రెటరీ రత్న కిషోర్ వీరిని పార్టీపరంగా ఎన్నిక అయినట్లు తాడేపల్లి వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయం నుండి ఉత్తరవులు అందటంతో ఆంధ్ర ప్రదేశ్ వైఎస్ఆర్సిపి దళిత విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లారపు మధు బి మునీంద్ర నాయక్ ఎస్టి జిల్లా అధ్యక్షులు మర్యాదపూర్వకంగా ఇద్దరిని సన్మానించడం జరిగింది డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పుంగనూరు శాసనసభ్యులు ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ మంత్రివర్యులు పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి తంబళ్ళపల్లి శాసనసభ్యులు పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి ఆశీస్సు లతో వీరికి ఉత్తర్వులు రావడం జరిగింది వీరికి ప్రత్యేకతలు తెలిపారు మల్లారపు మధు మాట్లాడుతూ వస్తున్న ఎన్నికల్లో ఎస్సీ ఎస్టీ దళితవాడల్లో ప్రతి ఇంటిని రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలు వివరించి రాబోవు ఎలక్షన్ లో జగన్మోహన్ రెడ్డిని సీఎంగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మంత్రిని చేయుటకు మేమంతా కృషి చేస్తామని తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమానికి అంబేద్కర్ భవన అధ్యక్షులు బ్యాంక్ రెడ్డప్ప వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు గోవిందు డిష్ సూరి దళిత నాయకులు పాల్గొన్నారు

భూమన అభినయ్‌ని ఆశీర్వదించండి

తిరుపతి ని ప్రపంచంలో నే ఓ ఆదర్శ నగరం గా తీర్చిదిద్దుదాం

- టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి

విశాలాంధ్ర- తిరుపతి:రానున్న ఎన్నికల్లో భూమన అభినయ్ ని ఆశీర్వదించి, ఎమ్మెల్యేగా గెలిపించమని టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి కోరారు. తిరుపతి ని ప్రపంచంలోనే ఓ ఆదర్శ నగరంగా తీర్చిదిద్దుకుందామని అన్నారు. తిరుపతి లో ఆదివారం రాత్రి జరిగిన వైద్యుల ఆత్మీయ సమావేశంలో భూమన మాట్లాడారు.సరిగ్గా ఐదేళ్ల కిందటే ఓ సమావేశంలో తాను చెప్పినట్టే... ప్రభుత్వం నుంచి గానీ, తన వైపు నుంచి గానీ, పోలీసుల నుంచి గానీ వైద్యులకు ఎలాంటి సమస్య రాలేదని గుర్తుచేశారు. తిరుపతి నగరంలో ఎంతగానో అభివృద్ధి జరుగుతోందని తెలిపారు. ఇంత అభివృద్ధి చేసి, తృప్తి గా రాజకీయ విరమణ చేస్తుండడం ఆనందంగా ఉందన్నారు. నక్సలైట్ ఉద్యమాల్లో నుంచి రాజకీయాల్లోకి వచ్చానని, పోలీసుల కాల్పుల దాకా వెళ్లిన వాడిని గుర్తు చేశారు.సామాజిక బాధ్యతతో పెరిగానని చెప్పడానికే తన నేపథ్యాన్ని వివరించినట్టు చెప్పారు. టీటీడీ చైర్మన్ గా, తిరుపతి ఎమ్మెల్యే గా చాలా తృప్తిగా పనిచేశానని, చేస్తున్నానని అన్నారు. ఎస్వీబీసీ ఏర్పాటు తన మదిలో పుట్టిన ఆలోచనే అన్నారు. స్వామి వారికి అనన్య సామాన్యమైన సేవలు అందించిన శ్రీకృష్ణ దేవరాయులు, తరిగొండ వెంగమాంబ, వేటూరి ప్రభాకర శాస్త్రి, రాళ్లపల్లి అనంత కృష్ణ శర్మ, సాధు సుబ్రమణ్యం విగ్రహాలను ఏర్పాటు చేశామన్న తృప్తి ఉందన్నారు. మాస్టర్ ప్లాన్ ఆలోచన వెనుక మాస్టర్ మైండ్ భూమన అభినయ్ దే అని పునరుద్ఘాటించారు. ప్రపంచంలో పుట్టిన రోజు నిర్వ హించుకునే ఏకైక ఊరు మన తిరుపతి అని గుర్తు చేస్తూ... తిరుపతి కి శంకుస్థాపన చేసిన రామానుజాచార్యులు పేరు మీద ఒక రోడ్డు నిర్మించామన్నారు. ఇంకా గట్టి దేవరాయులు, వీర నరసింగ రాయులు, భూపిరాట్టి, తిరుమల నంబి, సామవాయి, అనంతాళ్వార్ పేర్లతో రోడ్లను నిర్మించామని తెలిపారు. ఒక్క రోడ్డుకు కూడా తమ పేర్లను పెట్టుకో లేదని స్పష్టం చేశారు. ఇలాంటి సంస్కృతి ఏ నగరంలోనూ లేదన్నారు. తాను ఎక్కడైనా, ఏ తప్పు అయినా చేసి ఉంటే...దాన్ని నిరూపిస్తే ఏ శిక్ష కైనా సిద్ధమే అని సవాల్ చేశారు. శుభదినాల్లో శ్రీనివాస దివ్యానుగ్రహ హోమం నిర్వహించుకునే అవకాశం టీటీడీ ద్వారా కల్పించామన్నారు. ఇందులో పాల్గొన్న భక్తులకు శ్రీవారి దర్శన భాగ్యం లభిస్తుందన్నారు.దైవ భక్తిని పెంచే ఉద్దేశ్యంతో గోవింద కోటి కార్యక్రమాన్ని పెట్టామని, గోవింద కోటి రాసేవారికి శ్రీవారి దర్శన భాగ్యాన్ని కల్పించామని చెప్పారు. సామాజిక స్పృహతోనే ఇలాంటి పనులు చేశానని చెప్పారు. తన కుమారుడు భూమన అభినయ్ కూడా తన లాగే మంచి లక్షణాలతో పనిచేస్తున్నడని తెలిపారు.

అ'పూర్వ' కలయిక

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి ప్రభుత్వ జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో 1987–88లో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం తెలుగుగంగ కాలనీలో సమావేశం ఏర్పాటు చేశారు. భక్తకన్నప్ప ఎడ్యుకేషన్ సొసైటీ అనే పేరుతో వీరు సొసైటీ ఏర్పాటు చేసి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. బాల్య జ్ఞాపకాలను వారు గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 380మంది మిత్రులు భక్తకన్నప్ప ఎడ్యుకేషన్ సొసైటీ అనే స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేసి అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించామన్నారు. నేడు తమ మిత్రులంతా రూ.లక్ష నిధులను ఏర్పాటు చేసి, తమతో పాటు చదువుకున్న సాటి స్నేహితులకు ఆర్థిక సహాయం అందజేశామన్నారు. రానున్న రోజుల్లో తమ మిత్రులంతా మరింత ఆర్థిక సహాయం ఏర్పాటు చేసి, ప్రతి ఒక్కరికీ జీవిత బీమాను కట్టే విధంగా కార్యాచరణ చేస్తామన్నారు. అదేవిధంగా తమ మిత్రులకు ఎటువంటి ప్రమాదం జరిగిన వెంటనే వారిని పరామర్శించి ఆర్థిక సహాయం చేసే విధంగా కార్యాచరణ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో భక్తకన్నప్ప ఎడ్యుకేషన్ సొసైటీ ప్రెసిడెంట్ నాగశేషు, అడ్వొకేట్ రాజేశ్వరరావు, అంజూర్ గిరిబాబు, సామాను శ్రీధర్ రెడ్డి, ఎన్ డీ శివ, చింతమణి పాండు, ఆర్యాడ్ ముత్తు, ప్రదీప్, హరీష్, రాజశేఖర్, షాకీర్ అలీ, అరిగెల వేణు, ముత్యాల వెంకటకృష్ణ, లక్ష్మి ,పరమేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

టిడిపి పాలనలోనే బీసీల సంక్షేమం

అభివృద్ధి కోసం టిడిపిని గెలిపించండి : జి నరసింహ యాదవ్

విశాలాంధ్ర – రామచంద్రాపురం: చంద్రగిరి నియోజకవర్గంలో ప్రజా స్వామ్యం పడకేసింది. అవినీతి రాజ్యమేలుతున్నదని, చంద్రగిరి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆరోపించారు. ఆదివారం రామచంద్రాపురం మండలంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు నిర్వహించిన జయహో బిసి గర్జనకు ముఖ్య అతిథు లుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పులివర్తి నాని మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నియోజకవర్గంలో గ్రావెల్, ఇసుక, మతం భూ ముల ఆక్రమణ, దందాలు చేసి అక్రమ సంపాదనతో ఓటర్లకు తాయిలాలు పంపిణీ చేస్తున్నారని అన్నారు. తాయిలాలు, నగదు తీసుకోండి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. అందరికీ అందుబాటులో ఉంటా. రాబోయే ఎన్నికల్లో అత్య ధిక మెజారిటీతో నారా చంద్రబాబు నాయుడు తిరిగి ముఖ్యమంత్రిగా గెలిపిం చుకునేందుకు, చంద్రగిరి ఎమ్మెల్యేగా నన్ను ఆదరించి గెలిపించాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేరుకే కుల కార్పొరేషన్లు ఏర్పాటు చేసి..... కార్పొ రేషన్లకు పైసా బడ్జెట్ కూడా కేటాయించని బీసీల ద్రోహిని ఆరోపించారు. చంద్రగిరి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త దేవర మనోహర్ మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గంలో చెవిరెడ్డి వారసత్వ,కుటుంబ పాలనను తరిమి కొట్టాలని, విజ్ఞప్తి చేశారు. తెలుగుదేశం జనసేన పార్టీ కలయికను చూడలేక వైసీపీ చిచ్చు పెట్టేందుకు ప్రయత్నం చేస్తుంది. వాటిని పట్టించుకోకుండా మనమందరం కలిసికట్టుగా ఉమ్మడి అభ్యర్థి విజయానికి కృషి చేద్దామని ఆయన పిలుపునిచ్చారు. తిరుపతి పార్లమెం ట్ నియోజకవర్గ టిడిపి అధ్యక్షుడు జి నరసింహా యాదవ్ మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీనే బీసీలకు రాజకీయ ప్రవేశం కల్పిం చిందని, బీసీల సంక్షేమం టిడిపి పాలనలోని సాగిందని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి జరగాలన్నా బీసీల సంక్షేమం పొందాలన్నా తెలుగుదేశం పార్టీని గెలిపించ కొనిచంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేసుకోవాల న్నారు. టిడిపి పాలనలోనిబీసీ రాజకీయ నాయకులకు గుర్తింపు లభించిందని ఆయన గుర్తు చేశారు.అనంతరం నెన్నూరు కు కొంత మంది యువకులతో పాటు బిజెపి నాయకుడు దినేష్ రెడ్డి, గంగిరెడ్డిపల్లి కి చెందిన ఉప సర్పంచ్ భర్తవాసు తోపాటు యువత టిడిపి లో చేరారు ఈ సమావేశంలో పార్టీ అధ్యక్షుడు మేకల తిరుమలరెడ్డి ,చిత్తూరు జిల్లా టిడిపి బీసీ సెల్ అధ్యక్షుడు షణ్ముగరెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షుడు జవ్వాది .ప్రకాష్ టిడిపి అధికార ప్రతినిధి చిన్నబాబు, సీనియర్ నాయ కులు చేకూరిజనార్ధన్ చౌదరి ఉమాపతి నాయుడు, మండల నాయకు లు కె మధుసూధన్ రెడ్డి ,ముచ్చేలిడిల్లీ నాథ్ రెడ్డి,కొట్టె గిరిధర్ రెడ్డి, కొట్టె ధనుంజయరెడ్డిపూజారిసుబ్రహ్మణ్యంయాదవ్,చెంగయ్యయాదవ్,మాదాసు మాధవయ్య,నాదముని యాదవ్, జీవరత్నం యాదవ్, బాదూరు కోటీశ్వరరెడ్డి,బండి విజయ్ కుమార్, వి వెంకటేష్,కేశ్రప్రసాద్ రెడ్డి భారీగా కార్యకర్తల పాల్గొన్నారు.

యువతరం సేవా సమితికి భారత సేవా రత్న పురస్కారం

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి : యువతరం సేవా సమితిని భారత సేవా రత్న పురస్కారం వరించింది. శ్రీకాళహస్తిలో అనేక సేవా కార్యక్రమాలను చేస్తున్న యువతరం సేవా సమితి వారికి విశాఖపట్నంకు చెందిన తాసుబెల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 25వ వార్షికోత్సవం సందర్భంగా పలువురు ప్రముఖులు ఈ పురస్కారం యువతరం సేవా సమితి శ్రీకాళహస్తి వారికి భారత సేవా రత్న పురస్కారంలో సత్కరించి, అభినందించారు. ఈ భారత సేవా రత్న పురస్కారంను యువతరం సభ్యులు ప్రతీ ఒక్కరికీ అంకితం చేస్తున్నట్లు తెలిపారు. యువతరంసేవాసమితి సేవలను పలువురు ఈ సందర్భ%శీ%గా కొనియాడారు.

వెంకటగిరి టౌన్‌క్లబ్ అధ్యక్షులుగా ఎల్‌కెఆర్

విశాలాంధ్ర -తిరుపతి:: చారిత్రకమైన వెంకటగిరి టౌన్ క్లబ్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా నియమితులైన, మా దివ్యాంగుల సంఘం, లక్కమనేని కోటేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు రాజేశ్వరరావు వలపుదాస్ శాలువాతో సన్మానించారు 350 మంది సభ్యులు గల ఈ క్లబ్బుని వంద సంవత్సరాల చరిత్ర ఉన్నట్లు వెంకటగిరి రాజావారు ఒకవేళ ఉంది ఈ బిల్డింగ్ డొనేట్ చేసి మేధావుల సమ్మేళనంతో ఈ క్లబ్‌ను నిర్మించారని తెలిపారు ఈ క్లబ్ లో సభ్యులుగా డాక్టర్లు లాయర్లు మేధావులు వ్యాపారవేత్తలు క్రీడాకారులు వెంకటగిరి పట్టణ ప్రముఖులు సభ్యులుగా ఉన్నారు ఈ క్లబ్ లో సభ్యులు ఎంతో ఐకమత్యంతో వ్యవహరిస్తారని చరిత్ర కలిగిన ఈ క్లబ్బుకు 16 సంవత్సరాలు సెక్రటరీగా వ్యవహరించడం క్లబ్ సభ్యులు ఏకగ్రీవంగా నన్ను ఎన్నుకోవడం ఆనందంగా ఉన్నదని ప్రతి ఒక్క సభ్యుడికి శిరసు వచ్చి పాదాభివందనం చేస్తున్నారని తెలిపారు ప్రతి ఒక్క సభ్యుణ్ణి కుటుంబ సభ్యులుగా వ్యవహరిస్తామని జిల్లాలోని అన్ని క్లబ్ కంటే మెరుగుగా ఈ క్లబ్ ను తీర్చిదిద్దడానికి కృషి చేస్తానని దీనికోసం అహర్నిశలు కష్టపడతామని తెలిపారు ప్రతిరోజు టెన్నిస్ షటిల్ క్రీడలను ఆడుతారని ప్రతి మూడు నెలలకు ఒకసారి క్రీడ పోటీలను నిర్వహిస్తామని తెలిపారు కార్యవర్గం సలహాలతో పాటు ప్రతి ఒక సభ్యుడు సలహాలను అభిప్రాయాలను తెలుసుకొని క్లబ్బు పూర్వ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు కులమతాలకు రాజకీయాలకు అతీతంగా క్లబ్బుని అభివృద్ధి పథంలో నడిపిస్తామని తెలిపారు

రా కదలిరా కార్యక్రమంలో పాల్గొన్న మస్తాన్ యాదవ్

విశాలాంధ్ర - తిరుపతి: నెల్లూరు పార్లమెంట్ పరిధిలోని నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఈ రోజు నిర్వహించిన రా.. కదిలి..రా! కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు మర్యాదగాపూర్వకంగా కలిసి బహిరంగ సభలో పాల్గొన్న టీడీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ మస్తాన్ యాదవ్.

ఈసీయల్ ఫ్యాక్టరీ కాలుష్యం నుండి కాపాడండి

- జనసేనను కోరిన రాచగున్నేరి ప్రజలు

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి : ఈసీయల్ ఫ్యాక్టరీ కాలుష్యం నుండి మమ్ములను కాపాడండి అంటూ జనసేన పార్టీ నేతలను రాచగున్నేరి ప్రజలు కోరారు. జనసేన విజయ యాత్ర - ఏపి నీడ్స్ పవన్ కళ్యాణ్ కార్యక్రమం 46వ రోజు శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని శ్రీకాళహస్తి మండలం, చిన్న రాచ గన్నేరి గ్రామంలో ఇంటింటికీ ప్రచార కార్యక్రమంను శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జి వినుత కోటా ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు, కార్యకర్తలు గ్రామంలో ప్రచారం నిర్వహించి ఉమ్మడి మినీ మానిఫెస్టోను ప్రజలకు వివరించారు. రాష్ట్రానికి పవన్ కళ్యాణ్ నాయకత్వం అవశ్యకతను గురించి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జి వినుత కోటా తెలియజేశారు. నియోజకవర్గ ప్రజలకు ఈ వైసీపీ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మదుసుధన్ రెడ్డి చేస్తున్న అవినీతి,అక్రమాలను, దోపిడీలను గురించి వివరించారు. రానున్న ఎన్నికల్లో జనసేన-టీడీపీ ఉమ్మడి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని, తద్వారా రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని కోరారు. గ్రామంలో ప్రధానంగా ఈసీయల్ ఫ్యాక్టరీ కాలుష్యం వల్ల తీవ్ర అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నట్లు, గ్రామంలో పశు సంపద అంతరిస్తుందని , స్ట్రీట్ లైట్లు లేవు, డ్రైనేజ్ కాలువల నిర్మాణం లేదని గ్రామస్తులు తెలిపారు. ప్రభుత్వం వచ్చిన 6 నెలల్లో సమస్యలు పరిష్కరిస్తామని వినుత ప్రజలకి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షుడు దండి రాఘవయ్య, ఐటీ కోఆర్డినేటర్ కావలి శివకుమార్, జనసైనికులు అశోక్, దిలీప్, ముని బాబు, నాయకులు చెంచుముని, తోట గణేష్, పేట చంద్ర శేఖర్, రవి కుమార్ రెడ్డి, పేట చిరంజీవి, లక్ష్మి, రాజ్య లక్ష్మి, కవిత, సురేష్, రాజేష్, గురవయ్య,జ్యోతి రామ్, హేమంత్ గౌడ్, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి పాలనలోనే బీసీల సంక్షేమం

చంద్రగిరిలో కుటుంబ పాలనను తరిమికొట్టండి- జయహో బీసీ సభలో నాని, దేవర మనోహర్

అభివృద్ధి కోసం టిడిపిని గెలిపించండి: జి నరసింహ యాదవ్

విశాలాంధ్ర - రామచంద్రపురం: చంద్రగిరి నియోజకవర్గంలో ప్రజాస్వామ్యం పడకేసింది అవినీతి రాజ్యమేలుతున్నదని, చంద్రగిరి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆరోపించారు. ఆదివారం రామచంద్రాపురం మండలంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు నిర్వహించిన జయహో బిసి గర్జనకు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పులివర్తి నాని మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నియోజకవర్గంలో గ్రావెల్, ఇసుక, మఠం భూముల ఆక్రమణ, దందాలు చేసి అక్రమ సంపాదనతో ఓటర్లకు తాయిలాలు పంపిణీ చేస్తున్నారని అన్నారు. తాయిలాలు, నగదు తీసుకోండి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. అందరికీ అందుబాటులో ఉంటా. రాబోయే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో నారా చంద్రబాబు నాయుడు తిరిగి ముఖ్యమంత్రిగా గెలిపించుకునేందుకు, చంద్రగిరి ఎమ్మెల్యేగా నన్ను ఆదరించి గెలిపించాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేరుకే కుల కార్పోరేషన్లు ఏర్పాటు చేసి కార్పొరేషన్లకు పైసా బడ్జెట్ కూడా కేటాయించని బీసీల ద్రోహి అని ఆరోపించారు. చంద్రగిరి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త దేవర మనోహర్ మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గంలో చెవిరెడ్డి వారసత్వ,కుటుంబ పాలనను తరిమి కొట్టాలని విజ్ఞప్తి చేశారు. తెలుగుదేశం జనసేన పార్టీ కలయికను చూడలేక వైసీపీ చిచ్చు పెట్టేందుకు ప్రయత్నం చేస్తుంది వాటిని పట్టించుకోకుండా మనమందరం కలిసికట్టుగా ఉమ్మడి అభ్యర్థి విజయానికి కృషి చేద్దామని ఆయన పిలుపునిచ్చారు. తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ టిడిపి అధ్యక్షుడు జి నరసింహ యాదవ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీనే బీసీలకు రాజకీయ ప్రవేశం కల్పించిందని, బీసీల సంక్షేమం టిడిపి పాలనలోని సాగిందని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి జరగాలన్నా...... బీసీల సంక్షేమం పొందాలన్నా తెలుగుదేశం పార్టీని గెలిపించుకొని చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేసుకోవాలన్నారు. టిడిపి పాలనలోనే బీసీ రాజకీయ నాయకులకు గుర్తింపు లభించిందని ఆయన గుర్తు చేశారు.అనంతరం నెన్నూరు కు కొంత మంది యువకులతో పాటు బిజెపి నాయకుడు దినేష్ రెడ్డి, గంగిరెడ్డిపల్లి కి చెందిన ఉప సర్పంచ్ భర్త వాసు తోపాటు యువత టిడిపి లో చేరారు ఈ సమావేశంలో పార్టీ అధ్యక్షుడు మేకల తిరుమలరెడ్డి ,చిత్తూరు జిల్లా టిడిపి బీసీ సెల్ అధ్యక్షుడు షణ్ముగరెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షుడు జవ్వాది.ప్రకాష్, టిడిపి అధికార ప్రతినిధి చిన్నబాబు, సీనియర్ నాయకులు చేకూరి జనార్ధన్ చౌదరి ఉమాపతి నాయుడు, మండల నాయకులు కె మధుసూదన్ రెడ్డి , ముచ్చేలి డిల్లీ నాథ్ రెడ్డి,కొట్టె గిరిధర్ రెడ్డి, కొట్టె ధనుంజయ రెడ్డి పూజారి సుబ్రహ్మణ్యం యాదవ్, చెంగయ్య యాదవ్,మాదాసు మాధవయ్య, నాదమని యాదవ్, జీవరత్నం యాదవ్, బాదూరు కోటీశ్వరరెడ్డి,బండి విజయ్ కుమార్, పి వెంకటేష్, కే ప్రసాద్ రెడ్డి భారీగా కార్యకర్తల పాల్గొన్నారు.

ఘనంగా ఆదర్శ పాఠశాల వార్షికోత్సవం

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

విశాలాంధ్ర-పలమనేరు: పట్టణంలోని ఆదర్శ విద్యాలయంలో శనివారం సాయంత్రం పాఠశాల 27 వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చే పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ముఖ్య అతిథులు విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖాధికారిణి లీలా రాణి, మెడికల్ ఆఫీసర్ మల్లికార్జునరెడ్డి,విద్యావేత్త ఎన్ సి మోహన్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. బాగా చదువుకొని పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చిపెట్టాలని తెలిపారు. బాగా చదివే నాడే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని తెలిపారు. గౌరవం దక్కాలంటే విద్యావంతులై ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాసులు నాయుడు, ప్రిన్సిపాల్ నీరజ్ నాయుడు లు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి నూటికి నూరు శాతం మార్కులు తెచ్చుకున్న నాడే పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి నుండి వైకాపాలో చేరిక

విశాలాంధ్ర -పాకాల : మండలంలోని తెలుగు యువతకు చెందిన ఇరువురు తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సమక్షంలో వైకాపాలో చేరారు. ఆదివారం పంటపల్లిలో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సమక్షంలో నలిపినేని ఉదయ చౌదరి, బోయపాటి నితిన్ చౌదరి లు వైకాపా లో చేరారు. వారివురికి మోహిత్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వ సంక్షేమం, అభివృద్ధి పథకాలు నచ్చి వై కాపా లో చేరుతున్నామని ఇకనుంచి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వై కాపా మండల కన్వీనర్ నరేష్ రెడ్డి, డివిజనల్ అధ్యక్షులు హరిప్రసాద్ రెడ్డి, కపిలేశ్వర్ రెడ్డి ఎంపీటీ లోకనాదం నాయకులు భక్త భూపాల్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

శెట్టిపలిలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

విశాలాంధ్ర - కుప్పం : శెట్టిపల్లి గ్రామంలో జెడ్పి ఉన్నత పాఠశాల ఆవరణంలో 2004 – 2005 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనము నిర్వహించారు. ఈ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనానికి పాఠశాల పూర్వ ఉపాధ్యాయులు పిటి గుర్రప్ప సార్, ఇతర ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. నిర్వహించిన ఈ సమావేశం లో ఆనాటి జ్ఞాపకాలను పూర్వ విద్యార్థులు నెమరు వేసుకొని ఒకరికి ఒకరు ఆనందాన్ని వ్యక్త పరిచారు. సమావేశంలో పాల్గొనడం చాలా సంతోష దాయకం అని, అదేవిదంగా ఇందులో భాగంగా విద్యార్థులు తమ స్నేహితులలోని కొన్ని పూర్వపరాలు చర్చించి వారి యొక్క కష్ట సుఖాలు తెలుసుకొని నిస్సహాయులైన స్నేహితులకు సహకారం అందిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

రాష్ట్ర సంక్షేమం , అభివృద్ధి జగనన్నతోనే సాధ్యం

రాష్ట్రానికి జగనన్నే ఎందుకు కావాలి ఈ కార్యక్రమంలో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర-పాకాల : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంక్షేమం, అభివృద్ధి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తోనే సాధ్యమవుతుందని తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి తెలిపారు. ఆదివారం పాకాల మండలంలోని పంటపల్లి , సామిరెడ్డిపల్లి , చెన్ను గారి పల్లి, ఉప్పరపల్లి గ్రామపంచాయతీలలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పార్టీ శ్రేణులు బాణాసంచా పేలుళ్లు, పూల వర్షంతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. ప్రతి పంచాయతీలో పార్టీ జెండాలను , ఆయా పంచాయతీలలో చేపట్టిన అభివృద్ధి, పంపిణీ చేసిన సంక్షేమ నిధుల వివరాలతో కూడిన బోర్డులను మోహిత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దేశంలోనే మొదటి స్థానంలో నిలిపిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అన్నారు. ప్రతినెల 1వ తేదీ పొద్దు పొడవక ముందే అవ్వ , తాతల ఇళ్ల వద్దకే పెన్షన్ చేరుతోందన్నారు. పేద పిల్లల మెరుగైన చదువుల కోసం ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి జరిగిందని దీనితోపాటు విద్యా దీవెన , వసతి దీవెన వంటివి అమలవుతున్నాయన్నారు. మహిళలకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వ పథకాలను వారి పేరుతోనే అమలు చేస్తున్నామన్నారు. తమ విషయానికి వస్తే తన తండ్రి చంద్రగిరి శాసనసభ్యులు చెవి రెడ్డి భాస్కర్ రెడ్డి నియోజకవర్గ ప్రజలందరిని తమ కుటుంబ సభ్యులుగా భావిస్తున్నారన్నారు. అందుకే వివాహం చేసుకునే నూతన దంపతులకు 30 వేల రూపాయలు విలువచేసే పెళ్లికానుక ఇస్తున్నామని కరోనా వంటి విపత్కరమైన పరిస్థితుల్లో ప్రజలకు ఇంటింటికి అవసరమైన మెడిసన్లు ,పండ్లు , కూరగాయలు నిత్యావసర వస్తువులు అందించామని పండుగ సమయాలలో ప్రతి ఇంటికి కానుకలను పంపిణీ చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా చంద్రగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామని మరింత సేవ చేసేందుకు వచ్చే ఎన్నికల్లో తనకు అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లోకనాథం ,వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు అధిక సంఖ్యలో వైకాపా నాయకులు పాల్గొన్నారు.

మాట ఇస్తే నిలబెట్టుకోవడం

జగన్మోహన్ రెడ్డి కే సాధ్యం: ఎమ్మెల్యే



విశాలాంధ్ర - వి.కోట: మండలంలో ఆదివారం వైయస్ఆర్ ఆసరా పథకము నాల్గవ విడత నిధులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో ఎంపీపీ కె. యువరాజ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే ఎన్. వెంకటేగౌడ మాట్లాడుతూ మండలంలోని 1290 గ్రూప్ లకి గానూ వైఎస్సార్ ఆసరా పథకము నాల్గవ విడతలో మొత్తం 11కోట్ల77లక్షల 47వేల రూపాయలు లబ్ధిదారులైన మహిళలకు మెగా చెక్కును అందజేశారు. స్వయం సహాయక సంఘాల మహిళలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించారుఅనంతరం సభా ప్రాంగణంలో జ్యోతి ప్రజ్వలన చేసి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి నాయకులు,మహిళలతో కలసి పాలాభిషేకం చేశారు. అబద్ధం చెప్పడం తెలియని దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి కొడుకు జగనన్న 2019 ఎన్నికల ముందు ఇచ్చిన మాటప్రకారం స్వయం సహాయక సంఘాల లోని అక్కచెల్లెమ్మలకు అప్పటి వరకు ఉన్న రుణాలను 4 విడుతల్లో మాఫీ చేస్తానని చెప్పి నేటితో పూర్తి రుణమాఫీ చేసి మాట నిలబెట్టుకొన్న జగనన్నకు మీరందరూ అండగా నిలవాల్సిన సమయం వచ్చిందని మీకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ద్వారా నిజంగా మంచి జరిగిఉంటే రానున్న ఎన్నికల్లో మళ్లీ జగన్మోహన్ రెడ్డి నే ముఖ్యమంత్రి గా గెలిపించుకోవాలన్నారు. పలమనేరు ఎమ్మెల్యే గా నియోజకవర్గంలోని ప్రతీ గడపకు ఎన్నికల ముందు ఒకసారి, ఎన్నికల తర్వాత ఒకసారి వచ్చి ప్రజలకు సేవ చేస్తున్నానని పేర్కొన్నారు. ఎల్లప్పుడూ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటున్న నన్ను స్థానికంగా మీరు ఆశీర్వదించాలని కోరారు . రాష్ట్రంలోని అన్ని జెండాలు జతకట్టినా గెలిచేది మాత్రం వైసిపి జెండాను అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బాలగురునాథ్, వైస్ ఎంపీపీ లు లక్ష్మణ్ రెడ్డి, డాక్టర్ తమీం ఖాన్, గోపిరెడ్డి, శ్రీరాములు రెడ్డి, ఆర్వీ సుభాష్ చంద్రబోస్, దవనం భక్త, అక్మల్, కిషోర్ గౌడ, షామీర్, కో ఆప్షన్ జబీ, యూత్ అధ్యక్షుడు బాలాజీ, సర్పంచుల సంఘం అధ్యక్షులు శ్రీనివాసులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సమాజంలో మహెూన్నతమైనది గురుస్థానం : డిప్యూటీ సీఎం

విశాలాంధ్ర కార్వేటినగరం:సమాజంలో మహెూన్నతమైన స్థానం ఒక్క గురువురులకు మాత్రమేనని, వారిని సమాజం ఎప్పుడూ గౌరవిస్తుం టుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి అన్నారు. ఆధివారం మండల పరిధిలోని కత్తెరపల్లి ఉన్నత పాఠశాలలో పదవీ విరమణ పొందిన సుదర్శన రాజు, భారతి దంపతులను ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి పూలమాల వేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ అన్ని వృత్తుల కన్న గురుస్థానం చాలా ఉన్నతమైనదని కొనియాడారు. ఉపాధ్యాయులుగా ఎంతో మంది విద్యార్థులను ఉన్నత స్థాయికి చేర్చే ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, దేవుడి కన్నా గొప్పవారని పేర్కొన్నారు. అనంతరం ఆ పాఠశాల హెచ్ఎం హేమారెడ్డి మంత్రిని శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ క్రమంలో భాగంగా పదవీ విరమణ పొందిన సుదర్శనరాజు దంపతులను పాఠశాలలో విధులు నిర్వహించే ఉపాధ్యాయ బృంధం, స్నేహితులు. బంధువులు అత్యధికంగా పాల్గొనిన పుష్పగుచ్చాలు అందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ, మండల పార్టీ కన్వీనర్ శేఖర్రాజు,తుడాప్లానింగ్ విశ్రాంతి అధికారి కృష్ణారెడ్డి, సర్పంచ్ ధనంజయవర్మ, వైస్ ఎంపీపీ కార్త్రీనెడ్డి,చందురాజు, ధనశేఖర్వర్మ. ఏఎంసీ మాజీ చైర్మన్ కృష్ణయాదవు, చలపతిరావు, ఉపాధ్యాయ బృంధం, ఫలు ఉపాధ్యాయ సంఘ నాయకులు పాల్గొన్నారు.

నియంతృత్వ పోకడలతో విద్యారంగం నిర్వీర్యం

---- మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి ----

విశాలాంధ్ర- చిత్తూరు:కార్పొరేట్ రంగానికి కొమ్ముకాసి,ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేసే పాలకులకు ఉద్యమాలతోనే సమాధానం చెప్తామని మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి హెచ్చరించారు.ఆదివారం చిత్తూరు లోని స్థానిక ఉన్నత పాఠశాలలో ఎస్.టి.యు జిల్లా కౌన్సిల్ సమావేశం దేవరాజులురెడ్డి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన కత్తి నరసింహారెడ్డి మాట్లాడుతూ, వేలకోట్ల ఖర్చుతో ప్రభుత్వ పాఠశాలలను ఉద్ధరించామని చెబుతున్న పెద్దలు, ప్రభుత్వ స్కూళ్ళలో విద్యార్థుల సంఖ్య ఎందుకు తగ్గిందో సమాధానం చెప్పాలని ప్రశ్నిం చారు. ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సంక్షేమాన్ని విస్మరించి, ఉద్యమా లపై ఉక్కుపాదం మోపడం సరికాదని విమర్శించారు. ఆంగ్ల మాధ్య మంతో పాటు,తెలుగు మాధ్యమం కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఉత్తుత్తి పి.ఆర్.సి కమిటీల పేరుతో మభ్యపెట్టడం మానుకోవాలని కోరారు. స్కూల్ అసిస్టెంట్ లకు జూనియర్ లెక్చరర్లుగా పదోన్నతి కల్పించాలన్నారు . మున్సిపల్ టీచర్లకు ఇప్పటివరకు సర్వీస్ రూల్స్ అమలు చేయలేకపోవడం దారుణమని విమర్శించారు. సమగ్ర శిక్షక స్టూర్బా,ఆదర్శ పాఠశాలల ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు .కార్యక్రమానికి ముందు, సంఘ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సమావేశాల్లో ఎస్టియు రాష్ట్ర నాయకులు గాజుల నాగేశ్వరరావు, రఘునాథ రెడ్డి, గంటా మోహన్, పురుషోత్తం, హేమ చంద్ర రెడ్డి,లోకనాథ్ రెడ్డి, మదన్ మోహన్ రెడ్డి,గురు కుమార్, బాల గంగిరెడ్డి, బోడే మోహన్, సంగమేశ్వర రెడ్డి,ఇలియాస్ భాషా ,జనార్ధన్ రెడ్డి, జయరామప్ప ,సుమతి,రాదా కుమారి,పవన్,యువరాజ్, కోదండ య్య,నరేంద్ర తదితరులు తో పాటు, పెద్ద ఎత్తున ఉపాధ్యా యులు,నాయకులు పాల్గొన్నారు.

సోలార్ ద్వారా వ్యవసాయానికి

విద్యుత్ సరఫరా చేయాలి

----- రైతు సంఘ నాయకులు డిమాండ్ -----

విశాలాంధ్ర- చిత్తూరు:వ్యవసాయ రంగానికి సోలార్ సిస్టం ద్వారా విద్యుత్తును ప్రభుత్వం అందించాలని రైతు సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఆదివారం చిత్తూరు ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యుత్ వాడకం రాష్ట్రంలో మరింతగా పెరుగుతోందన్నారు. వ్యవసాయ రంగంలో విద్యుత్ తప్పనిసరి కావడంతో తక్కువ ఖర్చుతో ఎక్కువ రాబడిని పెంచుకోవడానికి ప్రభుత్వం వ్యవసాయ రంగంలో సోలార్ సిస్టంను తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తద్వారా విద్యుత్తుకు చెల్లించే ఖర్చు తగ్గించడంతోపాటు రైతులు కొంతవరకు విద్యుత్ చార్జీలు భారం తగ్గి పంటలకు గిట్టుబాటు ధర వచ్చే అవకాశం ఉందన్నారు. దీని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం సోలార్ సిస్టం పై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రైతు సంఘ నాయకులుజయచంద్ర చౌదరి , వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

నియోజవర్గస్థాయి క్రికెట్ టోర్నమెంట్లో

విన్నర్స్‌గా సత్యవేడు జట్టు

విశాలాంధ్ర- సత్యవేడు:సత్యవేడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఆదివారం జరిగిన నియోజకవర్గస్థాయి క్రికెట్ టోర్న మెంట్ పోటీల్లో సత్యవేడు మండల క్రికెట్ జట్టు విన్నర్స్ గా నిలిచింది .ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా సచివాలయం, మండ లం, నియోజకవర్గస్థాయి, ల్లాస్థాయి,రాష్ట్రస్థాయిలో కబడ్డీ, వాలీబాల్,కోకో, క్రికెట్ వంటి ఆటల పోటీలను ప్రభుత్వం నిర్వహిస్తోంది.ఈ నేపథ్యంలో క్రికెట్ పోటీల్లో సత్యవేడు మండల స్థాయిలో విన్నర్స్ గా నిలిచిన పెద్దఈటిపాకం క్రికెట్ జట్టు నియోజకవర్గ స్థాయిలో జరిగిన క్రికెట్ పోటీల్లో తలపడింది.ఈ క్రమంలోనే ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో కేవిబి పురం మండల క్రికెట్ జట్టుతో పోటీ పడింది.టాస్ గెలిచి తొలత బ్యాటింగ్ తీసుకున్న కేవిబి పురం క్రికెట్ జట్టుకు కెప్టెన్ గా బత్తయ్య వ్యవహరించారు.10 ఓవర్లకు గాను 62 పరుగులు తీశారు.కెప్టెన్గా వ్యవహరించిన శివ క్రికెట్ జట్టు 6 ఓవర్లకు గాను 64 పరుగులు తీసి విన్నర్స్ గా నిలిచారు.పీఈటీలు సతీష్,మురళి,నాగరాజు తదితరుల పర్యవేక్షణలో నియోజవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. కాగా నియోజవర్గ స్థాయి క్రికెట్ పోటీల్లో విన్నర్స్ గా నిలిచిన సత్యవేడు మండల క్రికెట్ జట్టు(పెద్దఈటిపాకం) క్రీడాకారులను ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి,పెద్దఈటిపాకం గ్రామ సర్పంచ్ రూబెన్,చిన్నఈటిపాకం సర్పంచ్ గోవిందస్వామి తదితరులు అభినందించారు.నియోజవర్గ స్థాయి క్రికెట్ పోటీల్లో విన్నర్స్ గా నిలిచిన సత్యవేడు క్రికెట్ జట్టు జలాస్థాయి క్రికెట్ పోటీల్లో తలపడనుంది.

లెనిన్ శత వర్ధంతి సదస్సును

జయప్రదం చేయండి: ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర- తిరుపతి: లెనిన్ శత వర్ధంతి సందర్భంగా 31న ఆర్ట్స్ బ్లాక్ ఆడిటోరియమ్ లో జరిగే సదుసును జైప్రదం చేయాలనీ శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో కరపత్రాలు విడుదల చేయడం జరిగింది..ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు నవీన్, ప్రవీణ్ కుమార్ లు మాట్లాడుతూ రష్యాలో పెట్టుబడిదారీ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి కార్మికుల శ్రేయస్సు కోసం విప్లవం తెచ్చి కార్మిక రాజ్యాన్ని ఏర్పాటు చేసిన విప్లవ వీరుడు శత వర్ధంతి సంద ర్భంగా ఈ నెల 31 జరిగే సదస్సుకు ముఖ్య వక్త గా వీక్షణ సంపాదకులు వేణు గోపాల్ పాల్గొంటున్నారని, ప్రస్తుతం దేశం లో రాష్టం లో అధికార ప్రభుత్వాలు విద్యారం గానికి అనేక రకాలుగా మోసం చేశాయని కేంద్రం లో నరేంద్ర మోడీ విశ్వావిద్యాలయాల్లో సైతం మతాన్ని రెచ్చగొట్టి విద్యార్థుల మధ్య కుల చిచ్చులు రగిలిస్తున్న సందర్బంలో లెనిన్ లాంటి విప్లవ భావజాలం అయన జీవిత విశేషాలు తెలుసుకొని విద్యారంగా పరిరక్షణ కై పోరాటం చేయటానికి ఈ సెమినార్ ఉపయోగ పడుతున్నది కాబ్బటి విద్యార్థులు, యువ కులు మేధావులు, కార్మికులు, ప్రజాస్వామ్య వాదులు పెద్ద ఎత్తున పాల్గొని జైప్రదం చేయా లనీ కోరారు. ఈ కార్యక్రమం కార్యక్రమం లో నగర అధ్యక్షుడు హరికృష్ణ , వినయ్ కుమార్ య్యూనివర్సిటీ అధ్యక్షుడు వేణు, సునీల్, హేమంత్,ధర్మ ,పవన్, నరసింహ, అమీర్ భాష, యువ ప్రసాద్ యోగేష్ తదితరులు పాల్గొన్నారు

సమస్యల పరిష్కారానికి కృషి

విశాలాంధ్ర- చిత్తూరు: నియోజకవర్గంలో ఉన్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయానంద రెడ్డి తెలిపారు. ఆదివారం చిత్తూర్ నగరం లో సంతపేటలోని స్థానిక యువ కులు స్థానిక నాగయ్య కళాక్షేత్రంలో టూ వీలర్స్ మెకానిక్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశాలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో తన దృష్టికి వచ్చిన సమస్యలను సాధ్యమైనంత వరకు పరిష్కరించానని తెలిపారు. నగరంలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తులకు అండగా ఉండాలని చెప్పారు. నగరంలో అన్ని వర్గాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సంతపేటలోని యువకులు నాగయ్య కళాశాలలో టూ వీలర్ మెకానిక్ సంఘం ఆధ్వర్యంలో విజయేందర్ రెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను
విశాలాంధ్ర తెలుగు జాతీయ దినపత్రికలో చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో దిగువ తెలిపిన మండలాల్లో పనిచేయుటకు స్థానికంగా ఉన్న అభ్యర్థులు కావలెను. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.
పనిచేయవలసిన మండలాలు :
తిరుపతి, వడమాలపేట, దక్కిలి, దొరవారిసత్రం, తడ, సూళ్ళూరుపేట రూరల్,గూడూరు రూరల్, వెంకటగిరి రూరల్, నగరి, పూతలపట్టు, ఐరాల, తవణంపల్లి, పెనుమూరు, ఎస్.ఆర్.పురం, చిత్తూరు రూరల్, పలమనేరు రూరల్, గుడుపల్లి, శాంతిపురం
గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి
సంప్రదించవలసిన నెంబరు: 94909 52134